ప్రజాశక్తి

గురువారం 24 అక్టోబర్ 2024 8 పేజీలు

ప్రకాశం

బాపట్ల

నీటి కుంటలో పడి ఇద్దరు యువకులు మృతి..

కోటికలపూడిలో విషాదం

మృతిచెందిన అబ్దుల్లా, కాలేషా

ప్రజాశక్తి-అద్దంకి

ప్రమాదవశాత్తూ ఇటుక బట్టీల కుంటలో పడి ఇద్దరు యువకులు మృతిచెందిన ఘటన అద్దంకి మండలంలోని కోటికలపూడి గ్రామంలో బుధవారం జరిగింది. కొటికల పూడి గ్రామానికి చెందిన షేక్ అబ్దుల్లా (17), షేక్ కాలేషా (15) తమ కుటుంబాలకు చెందిన గేదెలకు మేత కోసం వాటిని తీసుకొని గ్రామ శివారు పొలాల్లోకి వెళ్లారు. ఆ పొలాల సమీపంలో అప్పటికే ఇటుక మట్టి కోసం ఇటుక బట్టీల యజమానులు రైతులకు చెందిన పొలాల్లో కుంటలు చేసి బట్టీలకు అవసరమైన మట్టిని తరలించారు. ఇటీవల కురిసిన భారీవర్షాలకు ఆ మట్టి కుంటలలో వర్షపునీరు నిండుగా చేరింది. మధ్యాహ్నం ఆ గేదెలు నీళ్ల కోసం ఆ మట్టి కుంటలో దిగి ఎంతసేపటికీ రాకపోవడంతో అబ్దుల్లా, కాలేషా నీటిలో ఉన్న గేదెలను తరలించే ప్రయత్నంలో ప్రమాదవశాత్తూ కుంటలో పడి మృతిచెందారు. ఈ ఇద్దరూ ఎంతసేపటికీ ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబసభ్యులు, బంధువులు పొలాల్లో వెతికారు. మట్టి కుంటల వద్ద వెతకగా కుంటలో ఒక యువకుడి మృతదేహం పైకి తేలడం చూశారు. ఆ యువకుడి మృతదేహాన్ని బయటకు తీసి.. మరో యువకుడి మృతదేహం కోసం గాలించి.. ఆ మృతదేహాన్ని కూడా బయటకు తీశారు. పోలీసులు ఘటనాస్థలాన్ని పరిశీలించారు. యువకుల మృతదేహాలను పోస్ట్‌మార్టం నిమిత్తం అద్దంకి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసినట్లు పోలీసులు వెల్లడించారు. ఇద్దరి మృతితో కోటికలపూడిలో విషాదం నెలకొంది.

'సిండికేట్'ల మధ్య కుదరని సఖ్యత

- మద్యం దుకాణాలు వద్దంటూ ఆందోళనలు చేస్తున్న ప్రజలు
- షాపుల కోసం చేతులు మారిన రూ.కోట్లు

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

జిల్లాలో నూతనంగా ఏర్పాటయిన మద్యం దుకాణాల కోసం సిండికేట్‌ల మధ్య విపరీతమైన పోటీ నెలకొంది. అధికార పార్టీ నేతల అండగా కొందరు, పాత మద్యం వ్యాపారులు కొందరు, తమకు ఉన్నతస్థాయిలో నేతల అండ ఉందంటూ కొందరు మద్యం సిండికేట్లుగా ఏర్పడ్డారు. వీరితో పాటు ఎన్ఆర్ఐలు కూడా కోట్ల నగదుతో రంగంలోకి దిగడంతో పోటీ పెరిగింది. నూతన మద్యం పాలసీ ప్రకటన వచ్చిన వెంటనే అప్పటికే అధికారపార్టీలో ఉన్న వారు మద్యం షాపులను అత్యధికంగా కైవసం చేసుకునేందుకు పావులు కదిపారు. నేతలతో మాట్లాడుకొని సిండికేట్ అయ్యారు. ఒక్కొక్క షాపు కోసం 5 నుంచి 10 దరఖాస్తుల వరకు వేశారు.

ముందు ప్రకటించినట్లుగా రెండు రోజులు గడువు పొడిగించకుండా లాటరీ తీస్తే అధికారం అండగా దరఖాస్తులు వేసిన వారికే అధికంగా మద్యం షాపులు దక్కేవి. కానీ రాష్ట్రప్రభుత్వం ఆశించినట్లుగా దరఖాస్తుల ద్వారా వస్తుందని ఆశించిన నగదు మొత్తాలు రాకపోవడంతో రెండు రోజుల పాటు దరఖాస్తుల గడువు పొడిగించింది. దీంతో చివరిరోజున జిల్లాలో 650 దరఖాస్తులు వచ్చాయి. ఇలా జిల్లాలో 117 దుకాణాల కోసం 2,149 దరఖాస్తులు రాగా వీటి ద్వారా ప్రభుత్వానికి రూ.42.98 కోట్ల ఆదాయం వచ్చింది. జిల్లాలో ఒక్క చీరాల సర్కిల్ లోనే 24 మద్యం దుకాణాలకు గానూ అత్యధికంగా 457 దరఖాస్తులు వచ్చాయి. ఈ 24 మద్యం దుకాణాలు దక్కించుకునేందుకు ఐదు సిండికేట్ల మధ్య పోటీ నడిచింది. ఒక్కొక్క సిండికేట్‌లోని సభ్యులు రూ.50 కోట్ల వరకు ముందస్తు పెట్టుబడులు పెట్టినట్లు తెలుస్తోంది. ఇలా చీరాల సర్కిల్ పరిధిలోనే రూ.200 కోట్ల మేర చేతులు మారినట్లు వెల్లడవుతోంది. జిల్లాఅంతటా ఇదే తీరున కోట్ల రూపాయలు చేతులు మారాయి. అయితే మంది పెరిగితే మజ్జిగ పల్చన సామెత లాగా సిండికేట్‌ల మధ్య జరిగిన పోటీలో దరఖాస్తులు పెరగడంతో లాటరీలో మద్యం షాపులు గణనీయంగా తగ్గిపోయాయి. ఒక్కొక్క సిండికేట్‌కు మూడు, నాలుగు చొప్పున షాపులు వచ్చాయి. ఒక్కో సిండికేట్‌కు పెట్టిన కోట్ల రూపాయల పెట్టుబడికి కనీసం 10 షాపులు అయినా దక్కితే వ్యాపారం సజావుగా సాగేది. కానీ లాటరీలో తక్కువ షాపులు రావడంతో సిండికేట్ సభ్యుల్లో తర్జనభర్జన జరుగుతున్నట్లు తెలుస్తోంది. జిల్లాలోని పలు సర్కిళ్ళ పరిధిలో సిండికేట్ అయిన వారిలో ఇప్పటికే ఈ రంగంలో ▶ 2లో

నిధులే పెద్ద సవాల్..

- జడ్పీలో తెరపైకి నీరు-చెట్టు బిల్లులు
- వైసిపి ప్రభుత్వంలోనూ భవనాల బిల్లులు అదే పరిస్థితి
- వెలిగొండ నిర్వాసితులూ ప్యాకేజీల కోసం ఎదురుచూపులు
- నగరాల్లో అభివృద్ధి పనులకు పైసా కూడా లేని దైన్యం

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

కూటమి ప్రభుత్వం ఏర్పాటై నాలుగు నెలలు దాటింది. గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను సరిచేసుకుంటున్నామనే చర్చలతోనే కాలం గడుపుతున్నారు. ఆర్థిక పరిస్థితులు దయనీయంగానే ఉన్నాయనే చర్చ సాగుతోంది. మద్యంతో ఆదాయాలు సమకూర్చుకుని ప్రభుత్వాన్ని సాగదీయాల్సిన పరిస్థితి వచ్చింది. విద్యుత్ రంగంలోనూ ట్రూఅప్ ఛార్జీలు, గత ప్రభుత్వం తప్పిదాలతో పడుతున్న పన్నుల వంటివి జనానికి భారాలుగా మారాయి. ఈ తరుణంలో కొత్తగా అభివృద్ధి పనులకు నిధుల కేటాయింపులు ఏ మార్గంలోనూ కనిపించడం లేదు. రాష్ట్రప్రభుత్వం ఇప్పట్లో కొత్తగా ఎటువంటి పనులూ చేపట్టే పరిస్థితి లేదు. కేంద్రం ఇచ్చే గ్రాంట్లు, ఉపాధిహామీ చట్టంతో కొన్ని పనులు చేపడుతున్నారు. పల్లె పండుగ పేరుతో కొన్ని రోడ్లు, డ్రైన్ల వంటి పనులకు శ్రీకారం చుట్టారు. వాటిని చేయడానికి కూడా కాంట్రాక్టర్లు భయపడుతున్నారు. ఎందుకంటే గతంలో చేసిన పనులకే బిల్లులు రాలేదు. అన్ని శాఖల్లో చెల్లింపులు కోట్లలో పెండింగులో ఉన్నాయి. అవన్నీ రావాలంటే ఐదేళ్లూ సరిపోతుందా? అనే సంశయనం కూడా కలుగుతోంది. నగరాల్లోనూ నిధుల్లేవు. వచ్చే ఆదాయాలు గతంలో చేసిన బిల్లులకు కూడా సరిపోయేలా లేవు. ఒంగోలులో ఎటువంటి అభివృద్ధి ▶ 2లో

పవన్‌తో బాలినేని భేటీ

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు బుధవారం మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి ఆయనతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పవన్‌కళ్యాణ్ బాలినేని శ్రీనివాసరెడ్డితో ప్రకాశం జిల్లాలో రాజకీయ పరిస్థితులతో పాటు వివిధ రాజకీయ అంశాలపై సమాలోచనలు చేశారు.

- ప్రజాశక్తి, ఒంగోలు

పాత మిత్రులు కలిసిన వేళ..



చంద్రబాబు, బలరాం కరచాలనం, పక్కనే జనార్ధన్

గుంటూరులో జరిగిన మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు మనవడు నిశ్చితార్థ వేడుకలలో పాత మిత్రులైన సిఎం చంద్రబాబు, మాజీ ఎమ్మెల్యే కరణం బలరాం కలిశారు. కరచాలనం చేసుకొని.. నవ్వుతూ పలకరించుకున్నారు. ఈ వేడుకలోనే కరణం బలరాం, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ పక్కపక్కనే కూర్చొని.. నవ్వుతూ మాట్లాడుకోవడం చర్చనీయాంశమైంది.

- ప్రజాశక్తి, చీరాల

www.kimshospitals.com

KIMS HOSPITALS™ ONGOLE

డా॥ కార్తీక్ బాబు పెరుమాళ్ళ
MBBS, DNB (General Surgery)
FMAS, FALS-HPB, FIAGES, EFIAGES, FALS-Bariatric Surgery
Fellowship in Laparoscopic Hepato-Pancreato-Biliary Surgery
Bariatric surgery and Therapeutic Endoscopy
FALS - Robotic Surgery

KIMS HOSPITALS
ONGOLE
Welcomes

జనరల్ సర్జరీ, లాప్రోస్కోపిక్ సర్జికల్ గ్యాస్ట్రో ఎంట్రాలజీ విభాగం

ఇప్పుడు మన కిమ్స్ హాస్పిటల్, ఒంగోలు నందు

సోమవారం నుండి శనివారం – ఉ॥ 9.00 నుండి సా॥ 6.00 గం॥ల వరకు

అందించు సేవలు :

- ల్యాప్రోస్కోపిక్ గ్యాస్ట్రిక్ సర్జరీలు
- పేగు క్యాన్సర్ శస్త్ర చికిత్సలు
- ప్యాంక్రియాస్ (క్లోమ గ్రంథి) శస్త్ర చికిత్సలు
- ఇంటస్టైయినల్ ఆర్కిడోపెక్సీ అండ్ పర్సరేషన్
- పొట్టలో అన్ని రకాల కణితులు శస్త్ర చికిత్సలు
- ల్యాప్రోస్కోపిక్ గ్యాస్ట్రిక్, హెర్నియా, బేరియట్రిక్, ఇంట్రస్టైయినల్ సర్జరీలు
- లివర్ & గాల్‌బ్లాడర్ సర్జరీలు
- లేజర్ పైల్స్, ఫిస్టులా ఆపరేషన్లు
- రొమ్ము కణితలు మరియు రొమ్ము క్యాన్సర్
- థైరాయిడ్ కణితలు మరియు థైరాయిడ్ క్యాన్సర్ సర్జరీలు

యాక్సిడెంట్ / ఎమర్జెన్సీ కేసులు 24గం॥ చూడబడును.

NH-5 మార్కెట్ యార్డ్ వెనుక, ఒంగోలు. ఫోన్ : 08592 - 667788,888 666 7917

రేకుల ఇల్లు దగ్ధం

ప్రజాశక్తి-పొదిలి

అనుమానాస్పద స్థితిలో ఓ రేకుల ఇల్లు దగ్ధమైంది. ఈ ఘటన పొదిలి పట్టణంలోని పిచ్చిరెడ్డి తోటలో బుధవారం చోటు చేసుకుంది. అందిన వివరాల ప్రకారం మధ్యాహ్న సమయంలో ఒక్కసారిగా ఇంటిలో నుంచి మంటలు చెలరేగాయి. దీంతో ఇల్లు దగ్ధమైంది. ఎవరో కావాలనే తమ ఇంటి దగ్ధం చేసి ఇంట్లోని ఆరు సవర్ల బంగారు ఆభరణాలు, రూ.50 వేల నగదును తీసుకెళ్లినట్లు బాధిత కుటుంబ సభ్యులు చెబుతున్నారు.

మాచవరం పాఠశాల సందర్శన

ప్రజాశక్తి -కనిగిరి

పాఠశాల సందర్శనలో రష్మీ

కనిగిరి మున్సిపాలిటీలోని మాచవరం యంపియుపి పాఠశాలల్లో విద్యాప్రవేశ్ పోస్ట్‌టెస్ట్‌లో భాగంగా విద్యార్థుల సామర్థ్యాలను బుధవారం పరిశీ లించారు. అందుకోసం ఎన్‌సిటిఇ ఢిల్లీ నుంచి అసోసియేట్ ప్రొఫెసర్ రష్మీ విచ్చేశారు. ఆమె విద్యార్థుల సామార్థ్యాలు ఆక్టివిటీస్ పరిశీలించి సంతప్తి చెందారు. ఈ కార్యక్రమంలో ఆర్‌పి లు సజన, శ్రీలత , పాఠశాల హెచ్‌ఎం ఎస్‌కె. సంధాని బాషా, ఉపాధ్యాయులు శ్రీనివాసులు, విజయలక్ష్మి, రుషేంద్ర, శ్రీనివాసరెడ్డి, సిద్ధారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

ప్రజాశక్తి -మార్టూరు రూరల్

గాయపడిన గోపాలకృష్ణ

టివిఎస్ ఎక్స్‌ఎల్ వాహనాన్ని గుర్తుతెలియని వాహనం ఢీకొన్న ఘటనలో ఓ వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన మార్టూరు సమీపంలోని కోలలపూడి వద్ద బుధవారం రాత్రి చోటుచేసుకుంది. హైవే మొబైల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. యద్దనపూడి మండలం యనమదల గ్రామానికి చెందిన పాలపర్తి గోపాలకష్ణ బొల్లాపల్లి టోల్‌ప్లాజా వద్ద ఓ ఫుడ్ కోర్ట్‌లో సెక్యూరిటీ గార్డుగా పని చేస్తున్నాడు. విధులు ముగించుకొని టివిఎస్ ఎక్సెల్ వాహనంపై ఇంటికి వెళ్తున్నాడు. ఘటన స్థలం వద్దకు వచ్చే సరికి గుర్తుతెలియని వాహనం ఢీకొంది. దీంతో గోపాలకృష్ణ తీవ్రంగా గాయపడ్డాడు. సమాచారం అందుకున్న హైవే పెట్రోలింగ్ పోలీసులు క్షతగాత్రుడి మార్టూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం చిలకలూరిపేట ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

'సిండికేట్'ల మధ్య కుదరని సఖ్యత

(మొదటిపేజీ తరువాయి)

ఉన్న మద్యం వ్యాపారులు కొందరు అవసరానికి మించి నగదు మొత్తాలు సేకరించినట్లు తెలుస్తోంది. కానీ ఆశించిన మేర షాపులు రాకపోవడంతో తిరిగి వారికి సదరు నగదు చెల్లించే విషయంలో లెక్కల్లో తేడాలు వస్తున్నట్లు వెల్లడవుతోంది. సిండికేట్లుగా ఉండి దక్కించుకున్న కొద్ది షాపుల ద్వారా లాభాలు వచ్చే పరిస్థితి లేకపోవడంతో కొత్తగా ఈ రంగంలోకి వచ్చి లాటరీలో మద్యం షాపులు దక్కించుకున్న వారి నుంచి షాపులు తీసుకునేందుకు ప్రయత్నాలు ప్రారంభించారు. ఇందులో భాగంగానే ప్రత్యర్థులకు చెందిన షాపులను అడ్డుకునే ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. నూతన మద్యం పాలసీలో లైసెన్స్‌దారుడు పట్టణంలో గానీ, మండలంలో గానీ ఎక్కడయినా షాపు పెట్టుకునే సౌలభ్యం ఉంది. ఈ మేరకు ఈ నెలాఖరు వరకు తాత్కాలిక లైసెన్స్ ఇచ్చారు. దీంతో బాగా వ్యాపారం జరిగే చోట మద్యం షాపులు పెడుతున్నారు. ఇందువల్ల ఒకే చోట రెండు, మూడు షాపులు పెడుతున్నారు. తమకు ప్రత్యర్థులుగా ఉన్న వారి షాపులను అడ్డుకుంటున్నారు. చీరాల, వేమూరు, రేపల్లె, పర్చూరు సర్కిళ్లలో పలు గ్రామాల్లో మద్యం షాపులను అడ్డుకున్నారు. దీంతో మద్యం వ్యాపారుల మధ్య రాజీ ప్రయత్నాలు జరుగుతున్నాయి. వచ్చే నవంబరు నుంచి రెండేళ్ళ కాలానికి మద్యం షాపులకు లైసెన్స్‌లు ఇస్తారు. ఈ లోపు నిబంధనల మేరకు బడి, గుడి, చర్చి, మసీదులకు దూరంగా మద్యం షాపులు ఉండేలా లైసెన్స్‌దారు చూసుకోవాల్సి ఉంది. దీంతో పాటు రాజకీయంగా అండదండలు లేనివారు, కొత్తగా ఈ రంగంలోకి వచ్చిన వారికి చెందిన షాపులను తమ సిండికేట్‌లోకి తెచ్చుకునే ప్రయత్నాలు కూడా జరుగుతున్నాయి. ఇందుకోసం సిండికేట్ సభ్యులు అన్ని రకాల ప్రయత్నాలు చేస్తున్నారు. ఇప్పటికే అద్దంకి, రేపల్లే, పర్చూరు ప్రాంత మద్యం సిండికేట్‌ల ప్రయత్నాలు ఒక కొలిక్కి వచ్చినట్లు తెలుస్తోంది. మిగతా సర్కిళ్లలో కూడా ఈ నెలాఖరు నాటికి మద్యం వ్యాపారులందరూ కూటమి కట్టే ప్రయత్నాలు చేస్తున్నారు.

నిధులే పెద్ద సవాల్..

(మొదటిపేజీ తరువాయి)

పనులు చేపట్టాలన్నా నిధులు కొరత వెంటాడుతోంది. డ్రైన్లు, రహదారుల విస్తరణ, ఇతర అభివృద్ధి పనులు ఆగిపోయాయి. ఇతర మున్సిపాలిటీలు, నగర పంచాయతీల్లోనూ ఇదే పరిస్థితి. చివరికి పారిశుధ్య కార్మికులకు వేతనాలు ఇవ్వనందున రోడ్లెక్కుతున్నారు. వేతనాలు అందడం లేదు. తాజాగా జరిగిన జడ్పీ సమావేశంలోనూ నిధులపై పలువురు సభ్యులు ప్రశ్నించారు. గ్రామాల్లో ఏ పనులూ చేపట్టలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. వీటితో పాటు గతంలో చేసిన పనుల తాలూకు బిల్లుల వ్యవహారం కూడా చర్చకు వచ్చింది. ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్, ఎమ్మెల్సీ శ్రీకాంత్ తదితరులు గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో చేపట్టిన నీరు-చెట్టు పనుల బిల్లులు వైసిపి ప్రభుత్వం వచ్చాక ఆపేసిన విషయాన్ని గుర్తు చేస్తూ వీటిని ఇప్పించే మార్గం చూడాలని మంత్రులను కోరారు. సిఎం చంద్రబాబు దృష్టికి తీసుకునిపోవాలన్నారు. నీరు-చెట్టు బిల్లుల కోసం కొందరు కోర్టులను కూడా ఆశ్రయించారు. వైసిపి ప్రభుత్వం నిలిపేసింది. ఇవి సుమారు రూ.70 కోట్ల నుంచి రూ.80 కోట్ల వరకూ ఉన్నట్లు అంచనా. వీటితో పాటు గత వైసిపి ప్రభుత్వ మాయంలో చేపట్టిన సచివాలయ భవనాలు, రైతుభరోసా కేంద్రాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, హెల్త్ క్లినిక్‌లు, అమూల్ పాలకేంద్రాల భవనాలకు తాలూకు సుమారు రూ.300 కోట్ల వరకూ బిల్లులు పెండింగులో ఉన్నాయి. అప్పటి ప్రభుత్వం జనం ఖాతాల్లో పథకాల సొమ్ము వేయడానికి అన్ని రకాల బిల్లులు ఆపేసింది. అప్పట్లో కాంట్రాక్టర్లు భవనాలకు తాళాలు కూడా వేసి నిరసనలు తెలిపారు. చాలా చోట్ల సగంలోనే నిలిచిపోయాయి. ఒక దశలో రూ.19 కోట్లు విడుదల చేశారు. వాటిని స్వల్పంగా సర్దుబాటు చేశారు. అయినా రూ.కోట్లలో పెండింగులో ఉన్నాయి. వాటి సంగతేంటన్నదీ ప్రశ్నార్ధకంగా మారింది. గత ప్రభుత్వంలో ఉన్న నేతలు చాలామంది తెలుగుదేశంలో చేరారు. బిల్లులు రాబట్టుకునే యత్నం కూడా చేస్తున్నారు. ఇక రహదారులకు మరమ్మతులు చేసిన బిల్లులు కూడా రాలేదు. కొత్తగా రోడ్ల పనులు చేపట్టే పరిస్థితి లేదు. ఒంగోలు-కర్నూలు రహదారి విస్తరణ చాలా కాలంగా చర్చలో ఉండే తప్ప ఆచరణలో లేదు. కేంద్రం నుంచి నిధులు తెప్పించే యత్నం చేసినా ఫలించలేదు. ఇప్పటికీ జిల్లాను రెండు ప్రాంతాలను కలిపే ఈ రహదారి అధ్వానంగానే ఉంది. ఇక అన్నిటికన్నా ముఖ్యమైన వెలుగొండ నిర్వాసితులకు ప్యాకేజీలు ఇప్పటికీ అందలేదు. తక్షణం వారికి ప్యాకేజీలు ఇవ్వాలంటే కనీసం రూ.1000 కోట్లు కావాలి. పనులు, పునరావాసం వంటి వాటిని మరో రూ.వెయ్యి కోట్లు కావాల్సి ఉంది. పనులు పూర్తికాకుండానే ప్రాజెక్టును ఎన్నికలకు ముందు అప్పటి సిఎంగా ఉన్న జగన్ హడావుడిగా ప్రారంభించారు. ఇప్పటికీ నిర్వాసితులు అక్కడే ఉన్నారు. ప్యాకేజీల కోసం ఎదురుచూస్తున్నారు. నిధులదే పెద్ద సవాలుగా మారింది. వెలుగొండ మొదటి ప్రాధాన్యతలో జిల్లా నేతలు పెట్టుకున్నా నిధుల సమస్యతో దానివైపు చూడాలంటేనే భయపడుతున్నారు. ఇరిగేషన్ మంత్రి నిమ్మల రామానాయుడు ఈ ప్రాజెక్టును సందర్శించేందుకు జిల్లా నేతలతో చర్చిస్తున్నారు. ఎప్పుడు వస్తారనేదీ చూడాలి. ఆయన వచ్చాక నిధులపైనా, నిర్వాసితుల ప్యాకేజీలపైనా ఓ స్పష్టత వస్తుందని భావిస్తున్నారు. ఇంకా అనేక రకాల అభివృద్ధి పనులకు నిధుల్లేక ముందుకు సాగని పరిస్థితి కొనసాగుతోంది.

పబ్లిక్ నోటీసు

నా క్లయింట్ మూలె గంగమ్మ భర్త వెంకటరెడ్డి (లేటు) కురిచేడు గ్రామ, కురిచేడు మండలం, ప్రకాశం జిల్లా అను వారి నుండి తగు సమాచారం పొంది యావన్మందికి తెలియజేయునది ఏమనగా.

నా క్లయింట్ కురిచేడు గ్రామ సర్వే నెం.250/2 నందు 102.85 చ॥గ॥లు గల ఖాళీ స్థలం యొక్క లింకు దస్తావేజు దరిశి సబ్ రిజిస్ట్రార్ నెం.2788/2012ను ఫోటోస్టాట్ కాపీలు పొందుటకు తీసుకెళ్లు క్రమంలో కురిచేడు గ్రామంలోని సెంటర్‌లో గల శ్రీకన్యకాపరమేశ్వరి దేవాలయం దగ్గర తేది:10.10.2024న పోగొట్టు కోవడమైనది. మా క్లయింట్ సదురు దస్తావేజును ఎంత వెతికినను దొరికియుండలేదు. కావున ఈపబ్లిక్ నోటీసు ద్వారా యావన్మందికి తెలియచేయునది ఏమనగా సదరు పై చెప్పబడిన దస్తావేజు నెం:2788/2012 తేది.16-07-2012ను ఎవరికి అయిన దొరికిన యెడల ఈ నోటీసు తేది నుండి 07 రోజుల లోపు నా క్లయింట్ వారి మొబైల్ నెం.9701496550 ద్వారా సంప్రదించికానీ, ఈ క్రింది చిరునామాలో సంప్రదించి అయినా ఇవ్వవలసినదిగా కోరడమైనది.

నల్లపు సుబ్బారెడ్డి, అడ్వకేట్, నుసుం బజార్, కురిచేడు టౌన్ & మండలం, ప్రకాశం జిల్లా, సెల్: 9441582454

దావా సమను

మహారాజశ్రీ అద్దంకి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో

ఓ.ఎస్.నం.86/2015

మెస్సర్స్ కపిల్ చిట్‌ఫండ్స్ ప్రైవేట్ లిమిటెడ్, ఒంగోలు-2 బ్రాంచి, రిప్రజెంటెండ్ బై ఇట్స్ అసిస్టెంట్ మేనేజర్/అథరైజ్డ్ సిగ్నేటరీ ...వాది

మరియు

బుస్సారెడ్డి అనిల్‌కుమార్ రెడ్డి మరియు ఇతరులు ..ప్రతివాదులు

టు

1) తక్కెళ్ళపాటి శ్రీధర్, S/O హనుమంతరావు, గ్రానైట్ వ్యాపారం, నల్లూరి స్ట్రీట్, మంగమూరి డొంక, ఒంగోలు టౌన్, ప్రకాశం జిల్లా. (5వ రెస్పాండెంట్/5వ ప్రతివాది)

2) బుస్సారెడ్డి మమతారెడ్డి. భర్త లేటు అనిల్‌కుమార్‌రెడ్డి (8వ రెస్పాండెంట్)

3) బుస్సారెడ్డి పార్వతమ్మ భర్త నారపరెడ్డి (9వ రెస్పాండెంట్)

4) బుస్సారెడ్డి నారపరెడ్డి, తండ్రిపేరు తెలియదు (10వ రెస్పాండెంట్) రెస్పాడెంట్లు 8 నుండి 10 కేరాఫ్ గ్లోబల్ రాక్స్ అండ్ గ్రానైట్ ప్రైవేట్ లిమిటెడ్, చెర్వుకొమ్ముపాలెం గ్రామం, ఒంగోలు డి.యం.సి. ప్రకాశం జిల్లా.

పై నంబరు దావాను వాది దావా పరిహారములు పొందు నిమిత్తం దాఖలుచేసియున్నాడు. సదరు దావాలో 5వ ప్రతివాది అయిన తక్కెళ్ళపాటి శ్రీధర్ అను మీరు ఇందుగూర్చి కోర్టుద్వారా ఎన్నిసార్లు దావా సమను పంపినా తీసుకోక, కాలయాపన చేయుచున్నందున, ఈ పత్రికా ప్రకటన ద్వారా మీకు దావాసమను జారీ చేయవలసినదిగా కోర్టువారు ఉత్తర్వులు ఇచ్చియున్నారు. అటులనే సదరు దావాలో 1వ ప్రతివాదిగా చూపబడిన బుస్సారెడ్డి అనిల్‌కుమార్‌రెడ్డి దావా పెండింగులో యుండగా మరణించినందున, ఆయునకు భార్య మరియు తల్లిదండ్రులు (రెస్పాండెంట్లు 8 నుండి 10) వారసులు అయిన మిమ్ములను ఐ.ఏ.నం. 1673/2019 నంబరున ఆర్డర్ 22 రూల్ 4 సి.పి.సి. ప్రకారం చనిపోయిన 1వ ప్రతివాదికి వారసులుగా చేర్చమని దాఖలు కాబడిన యీ నెంబరు పిటీషనులో 8 నుండి 10 రెస్పాండెంట్లుగా చూపబడిన మీరు, అటులనే ఐ.ఏ.నం.1675/2019 నంబరున ఆర్డర్ 22 రూల్ 9 సి.పి.సి ప్రకారం చనిపోయిన 1వ ప్రతివాది తాలూకు వారసులను ఈ దావాలో చేర్చుటకు జరిగిన కాలయాపనకు సంబంధించి ఎబేట్మెంట్ ఆర్డర్‌ను సెట్-ఎ-సైడ్ చేయమని కోరుతూ దాఖలు చేసిన పిటీషనులో 8 నుండి 10 రెస్పాండెంట్లుగా చూపబడిన మీరు మరియు ఐ.ఏ.నం. 1674/2019 నంబరున సెక్షన్ 5 లిమిటేషన్ యాక్టు ప్రకారం ఎబేట్మెంట్ ఆర్డర్‌ను సెట్-ఎ-సైడ్ చేయమని కోరుచూ దాఖలు చేయవలసిన పిటీషనులో జరిగిన ఆలస్యమును మన్నించమని కోరుతూ వాది దాఖలు చేసిన ఈ నెంబరు పిటీషనులో 8 నుండి 10 రెస్పాండెంట్లుగా చూపబడిన మీకు మరియు ఈ పిటీషన్లలో 5వ రెస్పాండెంటుగా చూపబడిన 5వ ప్రతివాదికి ఇందుగూర్చి మీకు కోర్టుద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినప్పటికీ తీసుకొనక కాలయాపన చేయుచున్నందున, ఈ పత్రికా ప్రకటన ద్వారా నోటీసులు మీకు జారీ చేయవలసిందిగా శ్రీయుత కోర్టువారు ఉత్తర్వులు ఇచ్చియున్నారు. కావున ఇందు నిమిత్తమై మీకు ఏవిధమైన అభ్యంతరములు ఉన్నయడల తేది 6-11-2024న ఉదయం 10-30 గంటలకు వాయిదా వేసియున్నందున పై కోర్టువారి ఎదుట మీరు స్వయంగా గానీ, వకీలు ద్వారాగాని హాజరై, మీ ఆక్షేపణలు తెలుపవలయును. లేనియడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా మీకు తెలియజేయడమైనది.

//శ్రీయత కోర్టువారి ఉత్తర్వుల మేరకు//

అద్దంకి, ఇట్లు,
తేది: 21-10-2024. పంచాగ్నుల ఉదయభాస్కర్,
అడ్వకేట్, అద్దంకి,
బాపట్ల జిల్లా. మొబైల్‌నం.9948097198

మహారాజశ్రీ అద్దంకి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

E.P No: 12/2023

IN

O.S.No :117/2018

కాసా రామాంజనేయులు ...D.H.R

Vs

పెద్ది వీరయ్య చౌదరి . ... J.D.R

To

పెద్ది వీరయ్య చౌదరి S/o గురవయ్య
C/o కుందుర్రు గ్రామం, సంతమాగులూరు మండలం, బాపట్ల జిల్లా.

పై నంబర్ దావాని డిక్రీ బాకీ వసూలు నిమిత్తం E.Pషెడ్యూల్ ఆస్తిని వేలం ద్వారా అమ్మమని కోరుచూ దాఖలు చేసి వేలం నోటీసులను మీరు ఎన్నిసార్లు పంపిన నువ్వు తీసుకున్నక కాలయాపన చేయుచున్నారని మీరు తేది 09-11-2024న ఉదయం 10.30 ని.ల నుండి సాయంత్రం 5.00 గంటల లోపు పై కోర్టు వారి ఎదుట హాజరై తమ ఆక్షేపణలు తెలుపుకొనేది. లేనిచో E.Pని మీ పరోక్షముగా తీర్మానింపబడును.

// కోర్టు వారి ఉత్తర్వులతో//

వాయిదా తేది : 09-11-2024

మోతుకూరి సుభాష్ బాబు
మురకొండ చంద్రశేఖర్
అడ్వకేట్స్, అద్దంకి

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No : 136/2023

షేక్ యమినూరి సైదుమియ ..వాది

యెదరి

కందుల సురేంద్ర రెడ్డి ..ప్రతివాది

To

ప్రతివాది చిరునామా

కందుల సురేంద్ర రెడ్డి తండ్రి లేట్ రమణారెడ్డి
హౌస్ నెం 8-19-49ఎ, కొత్తపేట,
గిద్దలూరు టౌన్ మరియు మండలం,
ప్రకాశం జిల్లా.

పై నెంబర్ దావాలో మీపై దావా పరిహారం కొరకు దావా దాఖలు చేసియున్నందున, మీకు సమను నిమిత్తము 25-10-2024 తేదికి వాయిదా వేసియున్నారు. కనుక తేదీ 25-10-2024 ఉదయం 10:30 గంటలకు మీరు స్వయముగా కానీ, మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో సంజాయిషీ చెప్పుకోవలసియున్నది. లేని యెడల మీ పరోక్షమందు దావాను విమర్శించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేదీ: 25-10-2024 ఇట్లు

పిడతల రాజశేఖర రెడ్డి,
వాది పరం న్యాయవాది,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.

దస్తావేజులు పోయినవి

అన్నపురెడ్డి రామసుబ్బారెడ్డి తండ్రి రామిరెడ్డి నేను రాచర్ల మండలం రామాపురం గ్రామములో నివాసం ఉంటున్నాను. మాఇంటికి సంబందించిన లింకు దస్తావేజులు నెంబర్.745/2016 ఒరిజినల్ దస్తావేజులు జిరాక్స్ తీసుకొనుటకు పోతుండగా రాచర్ల బస్టాండ్ సెంటర్లో పోయినది. కావున ఒరిజినల్ దస్తావేజులు ఎవరికైనా దొరికిన యెడల మా చిరునామాకు గాని క్రింది ఫోన్ నెంబర్ కు గాని చేర్చవలసిందిగా ప్రార్థిస్తున్నాము

ఇట్లు
అన్నపురెడ్డి రామసుబ్బారెడ్డి
తండ్రి రామిరెడ్డి,
H.No. 6-87,
రామాపురం గ్రామం,
రాచర్ల మండలం, ప్రకాశం జిల్లా.
సెల్ : 8886889554

మహారాజశ్రీ గౌరవనీయులైన ఒంగోలు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జీ వారి కోర్టులో

IA No : 1867 / 2022

IANo : 113 / 2022

OS No : 158 / 2020

అన్నెం మహాలక్ష్మీ ...పిటిషనరు/వాది

వర్సెస్

పల్లెల్ల వీరారెడ్డి మరియు వగైరాలు

....రెస్పాండెంట్లు/ప్రతివాదులు

నోటీసు

To

మాదాల నాగేశ్వరరావు, తండ్రి శ్రీ రాములు,
హిందువు, వయస్సు 50 సం.లు, నాగులుప్పలపాడు
గ్రామం మరియు మండలం, ప్రకాశం జిల్లా.

(7వ రెస్పాండెంట్ /ప్రతివాది)

పై తెలిపిన కోర్టువారి యెదుట పై తెలిపిన పిటిషనరు / వాది పై తెలిపిన నెంబరు పిటిషను తేది 30-09-2022న 1, 2, 5 నుండి 8 రెస్పాండెంట్లపై కోర్టువారు పాస్ చేసిన డిస్ మిస్ ఫర్ డీఫాల్ట్ ఆర్డర్ ను రద్దుపరచమని అండర్ ఆర్డర్ 9 రూల్ 4 మరియు సెక్షన్ 151 సిపిసి ప్రకారం పిటిషను దాఖలు చేసుకొనియుండగా సదరు పిటిషనులో మీ నోటీసు నిమిత్తం తేది:09-12-2024కి వాయిదవేసి యున్నారు. ఇందు విషయమై మీకు ఎలాంటి ఆక్షేపణలు ఉన్ననూ పై తెలిపిన కోర్టువారియెదుట పై తెలిపిన తేదిన ఉదయం 10-30 గంటలకు హాజరు పడి మనవి చేసుకొనవలసినదిగా తెలియజేయడమైనది లేనియెడల మీ పరోక్షమందు పై పిటిషన్ ను తీర్మానించదురని తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో //

ఇట్లు
గొట్టిపాటి శ్రీనివాసరావు,
పిటిషనరు తరపున న్యాయవాది,
ఒంగోలు/అద్దంకి,
ప్రకాశం జిల్లా

బహిరంగ వేలం ప్రకటన

బివి రోడ్డు నుండి ఖాజీపాలెం (వయా) దమ్మనవారిపాలెం యందు రహదారి భద్రతకు ప్రమాదకరంగా ఉన్న17 సంఖ్య గల వివిధ రకములైన చెట్లను వేళ్ళతో సహా తొలగించి తీసుకొని పోవుటకు గాను ది. 29-10-2024 ఉదయం 11 గంటలకు ఉప కార్యనిర్వాహక ఇంజనీరు (ర//భ) బాపట్ల కార్యాలయ ఆవరణలో బహిరంగ వేలం నిర్వహించబడును.

పాటలో పాల్గొనదలచిన ఔత్సాహికులు ప్రవేశ రుసుము రూ.1000/- C.F.M.S పోర్టల్ యందు చెల్లుబాటు అగునట్టు HOA 0059-80-800-00-81-000-000-VN (తిరిగి ఇవ్వబడని పైకం) రూ.1500/- ధరావత్తు పైకంను అసిస్టెంట్ పే అండ్అకౌంట్ ఆఫీసర్ (A.P.A.O) నరసరావుపేట వారి పేరు మీద చెల్లుబాటు అగునట్టు డిమాండ్ డ్రాఫ్టును తీసి వేలం పాట ముందు రోజున అనగా ది. 28-10-2024 కార్యాలయ పని గంటలలో (ర//భ) సబ్ డివిజన్ బాపట్ల వారి కార్యాలయం నందు సమర్పించవలెను.

ఉప కార్యనిర్వహక ఇంజినీరు (ర/ /భ) సబ్ డివిజన్, బాపట్ల.



విద్యార్థిని అభినందిస్తున్న ఉపాధ్యాయులు

రాష్ట్రస్థాయి చెస్ పోటీలకు ఎంపిక

ప్రజాశక్తి-కొండపి

రాష్ట్రస్థాయి చెస్ పోటీలకు కొండపి మండలం కె.ఉప్పలపాడు హైస్కూల్ విద్యార్థి ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.సుసన్నకుమార్ తెలిపారు .అండర్ 14 బాలుర విభాగంలో అభినాష్ ప్రతిభ చూపి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థిని అభినందించారు. శ్రీ సత్య సాయి జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి చెస్ పోటీలో అభినాష పాల్గొంటాడని వ్యాయామ ఉపాధ్యాయులు ఏ.రవి కిరణ్ కుమార్ తెలిపారు.

బహుమతులు గెలుచుకున్న రైజ్ విద్యార్థులు

తైక్వాండోలో 'రైజ్' విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-టంగుటూరు

జెఎన్‌టియుకె కాకినాడ ఆధ్వర్యంలో ఈనెల 22వ తేదీన నిర్వహించిన అంతర కళాశాల తైక్వాండో పోటీలు సెంట్ ఆన్స్ ఇంజనీరింగ్ కళాశాల వేటపాలెంలో నిర్వహించారు. ఈ పోటీలలో కాకినాడ యూనివర్శిటి పరిధిలోని పలు ఇంజనీరింగ్ కళాశాలల నుండి విద్యార్థులు పాల్గొన్నారు. వెయిట్ ఆధారంగా బాల, బాలికల తైక్వాండో పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో రైజ్ కృష్ణ సాయి గాంధీ కళాశాలలో సియస్‌ఈ విభాగానికి చెందిన విద్యార్థిని కె.షామిలి 46 కిలోల విభాగంలో ప్రథమ బహుమతి సాధించారు. ఈయస్‌ఈ విభాగానికి చెందిన విద్యార్థి బి.సాయి వెంకట మౌనిష్ 80 కిలోల విభాగంలో తృతీయ బహుమతి గెలుపొందారు. కళాశాల గౌరవ చైర్మెన్ ఇస్కాల రంగమన్నార్ విద్యార్థులను అభినందించారు.

రౌడీషీటర్లు మంచి ప్రవర్తన కలిగి ఉండాలి: ఎస్ఐ

ప్రజాశక్తి-టంగుటూరు

రౌడీ షీటర్లు మంచి ప్రవర్తన కలిగి ఉండాలని టంగుటూరు ఎస్ఐ నాగమల్లీశ్వరరావు అన్నారు. వారికి స్టేషను ఆవరణలో కౌన్సిలింగ్ నిర్వహించారు. రౌడీ షీటర్లందరినీ ప్రత్యేక అబ్జర్వేషన్‌లో ఉంచామన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు.

వ్యాస రచన పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

ప్రజాశక్తి - గిద్దలూరు

పోలీస్ అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం పట్టణంలోని గిరిజన సంక్షేమ బాలికల పాఠశాలలోని విద్యార్థులకు వ్యాసరచన పోటీలను అర్బన్ సీఐ కె.సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రస్తుత సమాజంలో యువత సైబర్ నేరాలను ఎలా నివారించాలి? అనే అంశంపై పాఠశాలలోని 9, 10వ తరగతి విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థుల వివరాలు నమోదు చేయాలి

ప్రధానోపాధ్యాయుల సమావేశంలో ఎంఈవోలు నరసింహారావు, శివాజీ

ప్రజాశక్తి-చీమకుర్తి

ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో విధిగా 'అపార్'లో విద్యార్థుల వివరాలు నమోదు చేయాలని ఎంఈవోలు డివిఎల్ నరసింహారావు, కె.శివాజీలు పేర్కొన్నారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల ప్రధానోపాధ్యాయుల సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వం ప్రతి విద్యార్థి యొక్క పూర్తి వివరాలను ఎలాంటి తప్పులు లేకుండా అపార్‌ను నింపాలని తెలిపారు. అపార్ నింపే సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఇకనుండి ప్రతి విద్యార్థికి అపార్ ఐడి తప్పనిసరిగా ఉంటుందన్నారు. ప్రతి విద్యార్థి యొక్క జిపి, ఈపి, ఎఫ్‌పి వివరాలను ఈ నెలాఖరులోపు పూర్తి చేయాలన్నారు. నవంబర్ 14వ తేదీన ప్రతి పాఠశాలలో పండుగ వాతావరణంలో పిటిఎం సమావేశాలను విధిగా నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందన్నారు. ప్రతి పాఠశాలలో తల్లిదండ్రులు, దాతలతో సమావేశాన్ని ఏర్పాటు చేసి అజెండా ప్రకారం ప్రతి అంశాన్ని పూర్తి చేయాలన్నారు. ఇకనుంచి మండలంలో ఆరు క్లస్టర్లు ఏర్పాటు అవుతున్నట్లు తెలిపారు. పాఠశాలల్లో విధిగా రికార్డులన్నీ అప్డేట్ చేయాలన్నారు. పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, శుభ్రమైన మంచినీరు విద్యార్థులకు అందే విధంగా ఉపాధ్యాయులు తగు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. మధ్యాహ్న భోజనం విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని మెనూ పాటించాలని సూచించారు. ఈ సందర్భంగా రాష్ట్ర విద్యాశాఖ కమిషనర్ టెలికాన్ఫరెన్స్‌లో ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్లు టిఎల్ కాంతారావు, బండి శ్రీనివాసరావు, రాంబాబు, సంపూర్ణ, పద్మావతి, రంగారావు, భాస్కర్ శాస్త్రి, ఎంఐఎస్ కోఆర్డినేటర్ ప్రసాద్, ప్రవీణ్, సీఆర్పీలు వేమ వెంకట్రావు, దాసరి మాలకొండయ్య, సుబ్బయ్య, ఏడుకొండలు, విక్టోరియా రాణి, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంఈవో శివాజీ

ఒంగోలులో క్యారెట్‌లైన్ గోల్డ్ షోరూం ప్రారంభం

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

నగరంలోని కర్నూల్ రోడ్డులోని శుభమస్తు షాపింగ్ మాల్ పక్కన బుధవారం క్యారెట్‌లైన్ గోల్డ్ అండ్ డైమాండ్స్ షోరూం అట్టహాసంగా ప్రారంభం అయ్యింది. క్యారెట్‌లైన్ రీజనల్ మేనేజర్ నవదీప్, పార్టనర్స్ కృష్ణ మోహన్, శ్రీనివాసరావు అతిథిలుగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ లైట్ వెయిట్ జ్యూవెలరీ అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తెలియజేశారు. ఒంగోలులో 13వ బ్రాంచ్ నెలకొల్పినట్లు తెలియజేశారు. రూ.10 వేల నుండి డైమాండ్ ఆభరణాలు, చెవి కమ్మలు, ఉంగరాలు, బ్యాంగిల్స్ అందుబాటులో ఉన్నాయన్నారు. పాత బంగారం మార్చుకునే అవకాశం కూడా కల్పించినట్లు తెలియజేశారు. టాటా కంపెనీకి చెందిన క్యారెట్ లైన్ ఒంగోలులో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. షో రూంలో కల్పించిన పలు అవకాశాలను జిల్లా ప్రజలు విచ్చేసి సద్వినియోగం చేసుకొని బంగారు ఆభరణాలు, డైమాండ్స్ కొనుగోలు చేయాలని నిర్వహకులు కోరారు.

షోరూమ్‌ను ప్రారంభిస్తున్న నిర్వాహకులు

రక్తదానం ప్రాణదానంతో సమానం

మార్కాపురం సిఐ సుబ్బారావు

ప్రజాశక్తి-మార్కాపురం

రక్తదానం ప్రాణ దానంతో సమానమని మార్కాపురం సిఐ పి.సుబ్బారావు పేర్కొన్నారు. పోలీసు అమర వీరుల వారోత్సవాల్లో భాగంగా రక్తదాన శిబిరాన్ని స్థానిక టిటిడి కళ్యాణ మండపంలో బుధవారం నిర్వహించారు. ఈ శిబిరాన్ని సిఐ సుబ్బారావు ప్రారంభించారు. ఈ శిబిరంలో విద్యార్థులు, పోలీసులు, 82 మంది వరకు రక్తదానం చేశారు. కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన 25 మంది విద్యార్థులు రక్తదానం చేసిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా సిఐ సుబ్బారావు మాట్లాడారు. దేశం కోసం ప్రాణాలు అర్పించిన పోలీసు అమర వీరుల త్యాగాలకు గుర్తుగా ఈ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశామని చెప్పారు. ఆరోగ్యంగా ఉండే ప్రతి ఒక్కరూ రక్తదానం చేయవచ్చన్నారు. రక్తదానం ఆపదలో ఉన్న ఎంతో మంది ప్రాణాలను రక్షించడానికి ఉపయోగపడుతుందన్నారు. రక్తదానం చేసిన పోలీసు సిబ్బంది, విద్యార్థులు, ప్రజలను అభినందించారు. రక్త దానం చేసిన వారికి ప్రశంసా పత్రాలు అందించారు. రక్తదాన శిబిరంలో డాక్టర్ గణేష్, పట్టణ ఎస్ఐ ఎం.సైదుబాబు, రూరల్ ఎస్ఐ అంకమరావు, పిఎస్ఐ రాజమోహన్‌రావు, మాజీ జడ్‌పిటిసి కందుల రామిరెడ్డి, టిడిపి నాయకులు ఎస్.పరమేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం చేస్తున్న దృశ్యం

రాయితీపై శనగ విత్తనాలు

ప్రజాశక్తి-టంగుటూరు

శనగ విత్తనాలు రైతులకు 25 శాతం రాయితీపై అందజేయనున్నట్లు వ్యవసాయాధికారి జి.స్వర్ణలత తెలిపారు. మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాలలో రిజిస్ట్రేషన్లు ప్రారంభించామన్నారు. శనగలు కావాల్సిన రైతులు తమ గ్రామాలలోని రైతు సేవా కేంద్రాలలో పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. రాయితీ పోను మిగిలిన డబ్బులు చెల్లిస్తే విత్తనాలు తమ గ్రామంలోకి తెచ్చి ఇస్తామని తెలిపారు.

మండలంలోని టంగుటూరు, ఆలకుర పాడులో పొలం పిలు స్తోంది కార్యక్రమం నిర్వహించారు. ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన పథకానికి షెడ్యూల్ విడుదల చేశామని వ్యవసా యాధికారులు తెలిపారు. వరి పంటకు డిసెంబరు 31 వరకు ప్రీమియం చెల్లించాలన్నారు. మిగిలిన పంటలకు డిసెంబర్ 15 వరకు గడువు ఉందన్నారు. రైతులు తప్పని సరిగా పంటలను ఇ-క్రాప్‌లో నమోదు చేయించుకొని బీమా ప్రీమియం చెల్లించాలన్నారు. ఈ కార్యక్ర మంలో గ్రామ వ్యవసాయ సహాయకులు సిహెచ్.శతి, ఎస్.ప్రభాకర్ రావు, ఎం.లింగారావు, వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

పది రోజుల క్రితమే మృతి చెందినట్లు అనుమానం

ప్రజాశక్తి-చీమకుర్తి

మండలంలోని ఎర్రగుడిపాడు డొంక ఎదురు పాలపొడి ఫ్యాక్టరీ సమీపంలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమయింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పాలపొడి ఫ్యాక్టరీ సమీపంలో గుర్తుతెలియని మృతదేహాన్ని బుధవారం పశువుల కాపరులు గుర్తించి విషయాన్ని పోలీసులకు తెలియజేశారు. స్థానిక ఎస్ఐ కృష్ణయ్య సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించి, పోస్టుమార్టం నిమిత్తం ఒంగోలు రిమ్స్‌కు తరలించారు. మృతుడు పది రోజుల క్రితం మృతి చెంది ఉంటారని, మృతదేహం బాగా కుళ్లిపోయి, దుర్వాసన వస్తున్నట్లు ఎస్సై తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఎంపీటీసీ వెంకట్రావును విచారించిన అధికారులు

అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ కలెక్టర్‌కు ఆరోగ్యాధికారి ఫిర్యాదు

ప్రజాశక్తి-కొత్తపట్నం

సర్వసభ్య సమావేశంలో అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ మండల ప్రాథమిక వైద్య ఆరోగ్య అధికారి ఎం.వైష్ణవి జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియాక ఇచ్చిన ఫిర్యాదుపై కొత్తపట్నం ఎంపీటీసీ రామలింగం వెంకటరావును అధికారులు విచారించారు. సంబంధిత నివేదికను జిల్లా కలెక్టర్‌కు సమర్పించనున్నట్లు ఒంగోలు రెవెన్యూ డివిజనల్ అధికారి లక్ష్మీప్రసన్న తెలిపారు. బుధవారం సాయంత్రం మండల పరిషత్ కార్యాలయంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్య నిర్వహణ అధికారి బి.చిరంజీవి, ఆర్డీవో లక్ష్మీ ప్రసన్న, జిల్లా వైద్యాధికారి సురేష్‌లు విచారణ చేపట్టారు. మహిళా ఉద్యోగినిపై అనుచిత వ్యాఖ్యలు చేశావని దానికి గల కారణం అడుగగా తనను వ్యక్తిగతంగా సంబోధించి, సర్పంచిని సమావేశాలకు రానివ్వకుండా అడ్డుకున్నానని ఆరోపించిందన్నారు. సుమారు రెండు గంటలసేపు విచారణ కొనసాగింది. అధికారులు సమావేశంలో సంబోధించిన వీడియో క్లిప్పింగును చూపించగా దానిపై అలా మాట్లాడలేదని దానికి రెండు అర్థాలు ఉన్నాయని ఆయన అన్నారు. ఒక దశలో మీకు నన్ను విచారించే హక్కు లేదని అన్నట్లు తెలిసింది. దీనికి స్పందించిన ఆర్డీవో లక్ష్మీప్రసన్న జిల్లా కలెక్టర్ ఆదేశాలతో మాత్రమే విచారణకు రావడం జరిగిందని అన్నారు. నీవు మాట్లాడిందంతా పేపర్ మీద రాసి ఇవ్వాలని సూచించారు. అనంతరం ఫిర్యాదు చేసిన వైద్యురాలు వైష్ణవిని కూడా విచారించారు. జరిగినది లిఖితపూర్వకంగా రాయించుకున్నారు. దీంతో పాటు మండల పరిషత్ సమావేశానికి హాజరైన వివిధ శాఖల అధికారులతో కూడా జరిగిన అంశంపై నివేదికను ఇవ్వాలని కోరారు. ఈ విచారణలో మండల అభివృద్ధి అధికారి శ్రీకృష్ణ, ఈవోఆర్డీ వేణుగోపాల కృష్ణమూర్తి, తహశీల్దార్ మధుసూదన్ రావు తదితరులు పాల్గొన్నారు.

కంటి పరీక్షలు చేస్తున్న దృశ్యం

విద్యార్థులకు కంటి పరీక్షలు

ప్రజాశక్తి -శింగరాయకొండ

శింగరాయకొండలోని శ్రీ వివేకానంద హైస్కూల్లో బుధవారం విద్యార్థినీ విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించినట్లు పాఠశాల కరస్పాండెంట్ కె.మాల్యాద్రి తెలిపారు. ఒంగోలుకు చెందిన మోడ్రన్ ఐ హాస్పిటల్ ఆధ్వర్యంలో విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. విద్యార్థులు పాఠశాలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలతో పాటు ఇంటి వద్ద బయట తిరిగేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.

బాధితులకు చెక్కులు అందజేస్తున్న ఎంఎల్‌ఎ ఆనందబాబు

వరద బాధితులకు చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి - కొల్లూరు

మండలంలోని కిష్కిందపాలెంలో వరద బాధితులకు దళిత బహుజన రిసోర్స్ సెంటర్ సంస్థ సహాయ సహకారంతో శాసన సభ్యులు నక్క ఆనందబాబు చేతుల మీదగా చెక్కులు బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆనందబాబు మాట్లాడుతూ గతంలో ఎన్నడూ చూడని వరదలు వచ్చాయని అన్నారు. వరదల వల్ల పంట నష్టం జరిగిందని అన్నారు. వరద తగ్గిన తర్వాత దెబ్బ తిన్న పంటలు, ఇల్లు ఎనిమరేషన్ చేసి నష్టపరిహారాన్ని వెంటనే అందించిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి దక్కుతుందని అన్నారు. స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి వరద బాధితులను ఆదుకున్న ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపారు. వరదల సమయంలో అధికారులను అపరమతం చేసి వరద బాధితులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా కూటమి ప్రభుత్వం ఏర్పాట్లు చేసిందని అన్నారు. కార్యక్రమంలో డిబిఆర్సి చైర్మన్ అల్లడి దేవ్ కుమార్, దేవపాల్, తెలుగుదేశం మండల అధ్యక్షులు మైనేని మురళీకృష్ణ పాల్గొన్నారు.

దుకాణాల్లో తనిఖీ చేస్తున్న రిహాబిలిటేషన్ ప్రతినిధులు

బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు కృషి

ప్రజాశక్తి - చీరాల

చైల్డ్ లేబర్ రెస్క్యూ, రిహాబిలిటేషన్ క్యాంపెయిన్ సందర్భంగా పట్టణ, పరిసర ప్రాంతాల్లో అధికారులు తనిఖీలు నిర్వహించారు. పట్టణంలోని వివిధ దుకాణాలు, హోటల్స్‌లో తనిఖీలు చేసినట్లు ఎఎల్‌ఓ రామకృష్ణ తెలిపారు. 14ఏళ్లలోపు పిల్లలని పనిలో పెట్టుకోకూడదని దుకాణ యాజమానులకు అవగాహన కల్పించారు. షాడోస్ సంస్థ ప్రతినిధి రాజా సాల్మన్ చిన్నపిల్లలని పనికి పంపించి వారి భవిష్యత్తును చెడగొట్టొద్దని చెప్పారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. పర్చూరు ఎఎల్‌ఓ అబ్రహం, షాడోస్ సిబ్బంది భాగ్యలక్ష్మి, ఉమెన్ అండ్ చైల్డ్ డిపార్ట్మెంట్ రాము, సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ విజయ్, ఆనంద్, కిషోర్ పాల్గొన్నారు.

విద్యార్థులతో మాట్లాడుతున్న సిఐ పివి ఆంజనేయులు

విద్యార్థులకు అవగాహన తరగతులు

ప్రజాశక్తి - కొల్లూరు

మండలంలోని అనంతవరం జెడ్‌పి ఉన్నత పాఠశాల్లో హెచ్‌ఎం కామినేని శ్రీనివాసరావు అధ్యక్షతన వేమూరు సిఐ పివి ఆంజనేయులు విద్యార్థులకు అవగాహన తరగతులు బుధవారం నిర్వహించారు. ఫ్రెండ్లీ పోలీసింగ్, ఈవ్ టీజింగ్, సైబర్ క్రైమ్స్, ట్రాఫిక్ రూల్స్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. సమస్యలు ఎదురైనప్పుడు పోలీసులకు సమాచారం అందించాల్సిన అవసరం ఉందని హెచ్‌ఎం సూచించారు. మహిళా పోలీసు శివ నాగిని, ఎఎన్‌ఎం పిఎన్‌బి కుమారి పాల్గొన్నారు.

సూర్యలంకలో కార్తీక పౌర్ణమి ఏర్పాట్ల పరిశీలన

ప్రజాశక్తి బాపట్ల

సూర్యలంక బీచ్‌లో పర్యటిస్తున్న ఎంఎల్‌ఎ నరేంద్రవర్మ

కార్తీక మాసంలో సముద్ర స్నానానికి విచ్చేసే పర్యాటకుల అవసరమైన ఏర్పాట్లను శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ బుధవారం పరిశీలించారు. రానున్న కార్తిక మాసం సందర్భంగా సూర్యలంక బీచ్‌కు విచ్చేసే భక్తులకు ఏ విధమైన ఇబ్బందులు తలెత్తకుండా బీచ్‌ను అభివృద్ధి చేసేందుకు తెలుగుదేశం బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు సలగల రాజశేఖర్ బాబుతో కలిసి పరిశీలించారు. లక్షలాది మంది పర్యాటకులు సందర్శించే సూర్యలంక బీచ్‌లో మహిళలకు మరుగుదొడ్ల సౌకర్యం, దుస్తులు మార్చుకునేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. ట్రాఫిక్ ఏర్పాట్లు, బీచ్‌లో భద్రత ఏర్పాట్లపై పోలీసులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఆయన వెంట తహశీల్దారు, డిపిఒ, ఎంపిడిఒ, వివిధ శాఖల అధికారులు, తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

హెచ్‌ఆర్‌పిసిపి నేషనల్ వైస్ చైర్మన్‌గా సురేష్

ప్రజాశక్తి - భట్టిప్రోలు

నియామక పత్రం అందుకుంటున్న యన్నం సురేష్

మండలంలోని పెసర్లంక గ్రామానికి చెందిన దళిత నాయకుడు, నంది అవార్డు గ్రహీత, ఎస్‌సిఆర్‌పిఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, సిఎం న్యూస్ చానల్ మేనేజింగ్ డైరెక్టర్ యన్నం సురేష్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ పీపుల్స్ నేషనల్ వైస్ చైర్మన్‌గా నియమితులు అయ్యారు. హెచ్‌ఆర్‌పిసిపి నేషనల్ చైర్ పర్సన్ ఉన్నం జ్ఞాన సుందరి చేతుల మీదుగా విజయవాడలోని హెచ్‌ఆర్‌పిసిపి ప్రధాన కార్యాలయంలో నియమాక పత్రాన్ని అందుకున్నారు. తనను నేషనల్ వైస్ చైర్మన్‌గా నియమించటం ఆనందంగా ఉందని అన్నారు. తనపై ఎంతో నమ్మకంగా ఇచ్చిన బాధ్యతలను నిర్వర్తిస్తానని పేర్కొన్నారు. 1948 డిసెంబర్ 10న హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ పీపుల్స్ స్థాపించబడి హ్యూమన్ రైట్స్ డేగా ప్రకటించారని అన్నారు. ఆర్టికల్ 21 ప్రకారం వ్యక్తి స్వేచ్ఛగా జీవించే హక్కును కల్పించాలని ఆర్టికల్ 14 ప్రకారం అందరూ సమానులేనని అన్నారు. ఆర్టికల్ 19 ప్రకారం వెట్టిచాకిరి చేయించరాదని అన్నారు. ఉచిత వైద్యం పొందే హక్కు, ముద్దాయిలకు సంకెళ్ల వేయరాదని, ముద్దాయిలను లాకప్‌లో పెట్టి హింసించరాదని, ముద్దాయిలను అరెస్టు చేసిన 24గంటల్లో కోర్టుకు చూపించాలనే ఇంకా అనేక రకాలుగా మానవుడు స్వేచ్ఛగా జీవించే హక్కును కల్పించిందని అన్నారు. సమస్యల పరిష్కారం కోసం దగ్గరలో కర్నూలులో హ్యూమన్ రైట్స్ కోర్టు అన్ని వసతులతో అందుబాటులో ఉందని తెలిపారు. ఎవరికైనా మానవ హక్కులు భంగం కలిగించినట్లయితే హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ పీపుల్ కమిటీ దృష్టికి తీసుకు వస్తే బాధితులకు న్యాయం జరిగే విధంగా చూస్తామని అన్నారు. ఒకవేళ తమ వద్ద పరిష్కారం జరగని పక్షంలో కర్నూల్లో ఉన్న కోర్టును ఆశ్రయించే విధంగా ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో కారుమూరి మోహనరావు, తాత రవితేజ, కారుమూరు హానోక్, కాసుల పద్మావతి పాల్గొన్నారు.

సమస్యలపై చర్చ లేకుండానే ముగిసిన సమావేశం

ప్రజాశక్తి - పంగులూరు

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడిఒ స్వరూపరాణి

తీర్మానాలు లేవు. అభివృద్ధికి ప్రణాళికలు లేవు. ప్రతిసారి పాఠం చెప్పినట్లే ఆయా శాఖల అధికారుల ప్రసంగం. కొత్తదనం లేదు, కొత్త పనుల ప్రతిపాదనలు లేవు. మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో బుధవారం జరిగిన సర్వసభ్య సమావేశం తీరిదీ. ఎంపిపి తేల్ల నాగమ్మ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ప్రతిసారి జరిగినట్లే ఈసారి కూడా అధికారులు ప్రతిసారి చెప్పినట్లే ఆయా శాఖల్లో పనుల వివరాలు చెప్పారు. 21గ్రామాల సర్పంచులకు గాను కేవలం నలుగురు, 13మంది ఎంపిటిసిలకు ఏడుగురు మాత్రమే హాజరయ్యారు. ఆ ఏడుగురులో ముగ్గురు సంతకాలు చేసి సమావేశంలో లేకుండా వెళ్ళిపోయారు. ఎంపిడిఒ కెస్వరూపరాణి మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు రాకుండా గ్రామాల్లో వైద్య శిబిరాలు సత్వరమే నిర్వహించాలని అన్నారు. తహశీల్దారు పావూరి సింగారావు మాట్లాడుతూ భూములు రీ సర్వే జరిగిన గ్రామాల్లో గ్రామసభలు నిర్వహిస్తున్నామని తెలిపారు. సాగునీటి వినియోగ దారుల సంఘం ఎన్నికలకు ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. అధిక వర్షాలకు మినుము పంట భారీగా దెబ్బతుందని ఎఒ సుబ్బారెడ్డి తెలిపారు. 2వేల ఎకరాల్లో మినుము పంట నష్టం పోయినట్లు తెలిపారు. 33శాతం నష్టం వాటిల్లిన రైతులకు నష్టపరిహారం అందే విధంగా గ్రామాల్లో ఎన్యూమరేషన్ చేస్తున్నట్లు తెలిపారు. రూ.3.30కోట్ల వ్యయంతో 21 గ్రామాల్లో సిమెంట్ రోడ్లు నిర్మిస్తున్నట్లు పంచాయతీరాజ్ ఎఇ హనుమంతరావు తెలిపారు. 26గోశాలలు ఏర్పాటు చేస్తున్నట్లు ఎపిఒ సంతోషమ్మ చెప్పారు. తాగునీరు, పారిశుద్ధ్యంపై తీసుకున్న కార్యక్రమాలను ఈఓఆర్డి సుమంత్ వివరించారు. జడ్పిటిసి రాయిని ప్రమీల, పంగులూరు సర్పంచ్ గుడిపూడి నాగేంద్రమ్మ, ఉపాధ్యక్షులు ఎర్రం శ్రీనివాసరెడ్డి, మురళీకృష్ణ, వైద్యురాలు బాల రాజేశ్వరి, ఆర్డబ్ల్యూఎస్ ఎఇ శివయ్య, ఎఇ కిషోర్ కుమార్, జెఈ ఆంజనేయులు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు జయప్రద, పద్మజ, ఎఎస్‌డబ్ల్యూఓ ప్రతినిధి వీరస్వామి, ఫారెస్ట్ బీటీ రమేష్, సర్పంచులు కృష్ణారావు, వీరయ్య, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

హెచ్‌ఐవి నిర్మూలనకు కృషి చేయాలి

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

అవగాహన కల్పిస్తున్న కంద్రాతి దుర్గ

దశాబ్దాలుగా సమాజాన్ని పట్టిపీడిస్తున్న హెచ్‌ఐవి, ఎయిడ్స్ నిర్మూలనకు గ్రామాల్లోని పొదుపు మహిళా సంఘాలు కృషి చేయాలని హెల్ప్ టిఐ ఔట్రిచ్ వర్కర్ కంద్రాతి దుర్గా కోరారు. టిఐ ప్రాజెక్టు డైరెక్టర్ బివి సాగర్ ఆధ్వర్యంలో జొన్నతాళిలో బుధవారం అవగాహన కల్పించారు. హెల్ప్ టిఐ ఔట్రిచ్ వర్కర్ కె దుర్గ మాట్లాడుతూ 2030 నాటికి రాష్ట్రంలో హెచ్‌ఐవి, ఎయిడ్స్ వ్యాధి పూర్తి నిర్మూలనే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఔట్రిచ్ వర్కర్ రూతు, పిఈలు సల్మా, ప్రమీల, పి రమ్య, ఎ సరోజిని, ఆర్‌ఎంపి వైద్యులు మనోహర్ పాల్గొన్నారు.

సిఎం సహాయ నిధి చెక్కు అందజేస్తున్న శివప్రసాద్

సిఎం సహాయనిధి పేదలకు వరం

ప్రజాశక్తి - రేపల్లె

అనారోగ్యంతో ఆపదలో ఉన్న పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ఎంతగానో ఉపయోగపడుతుందని మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరుడు శివప్రసాద్ అన్నారు. పట్టణంలోని 28వ వార్డుకు చెందిన హేమ నాగశ్రీ అనారోగ్యంతో బాధపడుతుండగా మంత్రి సత్యప్రసాద్ చొరవతో వైద్య ఖర్చులు కోసం రూ.6లక్షల సిఎంఆర్‌ఎఫ్ సహాయం మంజూరు చేశారు. ఈ చెక్కును అనగాని శివప్రసాద్ చేతుల మీదుగా హేమశ్రీకి బుధవారం అందచేశారు.

సిపిఎం సభ్యుడికి సతీవియోగం

ప్రజాశక్తి - ఇంకొల్లు

ఆరోగ్యం (65)

ఇంకొల్లు గ్రామానికి చెందిన సిపిఎం సీనియర్ సభ్యులు తానికొండ నాగేశ్వర రావుకు సతీ వియోగం కలిగింది. నాగేశ్వరరావు భార్య ఆరోగ్యం (65) గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధ పడుతున్నారు. చికిత్స కోసం వైద్యశాలకు తరలించారు. గత రెండు రోజుల నుంచి పరిస్థితి విషమించటంతో స్వగ్రామమైన ఇంకొల్లులోని ఆయన స్వగృహానికి తీసుకువచ్చారు. దీంతో స్వగృహంలో బుధవారం పరిస్థితి విషమించి మరణించారు. స్థానిక సిపిఎం నాయకులు కందిమల్ల రామకోటేశ్వరరావు, మాదాల అంజయ్య, నాగండ్ల వెంకట్రావు తదితరులు భౌతికాయాన్ని సందర్శించి నివాళులర్పించారు.

ఏరియా వైద్యశాల్లో తనిఖీ చేస్తున్న కేంద్ర వైద్య బృందం

వైద్యశాలలో కేంద్ర బృందం తనిఖీ

ప్రజాశక్తి - చీరాల

స్థానిక ప్రభుత్వ ఏరియా వైద్యశాలను కేంద్ర బృంధం ప్రధాన అధికారి డాక్టర్ జి వరుణ్ విజయ్ తన సభ్యులతో కలిసి బుధవారం తనిఖీ చేశారు. హాస్పిటల్‌లోని ప్రతి విభాగంను వైద్యశాల సూపర్డెంట్ డాక్టర్ సుభాషిణి చూపిస్తు అక్కడి సమస్యలను బృంధానికి వివరించారు. వైద్యశాల్లో వైద్యులు అందిస్తున్న సేవల తీరు, పెరిగిన ఓపి పట్ల కేంధ్ర బృందం హర్షం వ్యక్తం చేశారు. కాన్పులు, సర్జరీల గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. డయాలసిస్ యూనిట్ పరిశీలించి సూచనలు చేశారు. వైద్యశాల్లోని సమస్యలను వివరించగా సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. వైద్యశాల్లోని బ్లడ్ బ్యాంకు, ఓపి రికార్డులను పరిశీలించారు. కేంధ్ర బృందం, స్టేట్ వైద్య అధికారులు, అడిషనల్ డిఎంహెచ్‌ఒ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పుల్లారావు మాతృమూర్తి అంజమ్మ మృతి

ప్రజాశక్తి - సంతమాగులూరు

బండారు అంజమ్మ (75)

సంతమాగులూరు గ్రామానికి చెందిన అఖిల భారత వడ్డెర సంఘం అధ్యక్షులు బండారు పుల్లారావు మాతృమూర్తి బండారు పెద్ద అంజమ్మ (75) బుధవారం అనారోగ్యంతో ఆమె స్వగృహంలో మృతి చెందారు. ఆరుగురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. పెద్దకుమారుడు పుల్లారావుకు పలువురు సానుభూతి తెలిపారు.

3 టన్నుల రేషన్‌బియ్యం స్వాధీనం

సబ్‌కలెక్టర్ ఆధ్వర్యంలో మెరుపుదాడులు

ప్రజాశక్తి-కంభం

మార్కాపురం సబ్ కలెక్టర్ సహదిత్ వెంకట త్రివి నాగ్ రేషన్ అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపుతున్నారు. బుధవారం అర్ధరాత్రి సమయంలో అక్రమంగా ఇతర రాష్ట్రాలకు తరలిస్తున్న మూడు టన్నులకు పైగా రేషన్‌బియ్యాన్ని మాటువేసి మరీ పట్టుకున్నారు. వచ్చిన సమాచారం మేరకు యర్రగొండపాలెం నియోజకవర్గం పరిధిలోని కుంట వద్ద నుండి తమిళనాడు రాష్ట్ర బంగారుపేటకు అక్రమంగా తరలిస్తున్న మూడు టన్నులకు పైచిలుకు రేషన్ బియ్యాన్ని మార్కాపురం సబ్‌కలెక్టర్ బేస్తవారిపేట తహశీల్దార్ జితేంద్రతో కలిసి చాకచక్యంగా దాడులు చేసి పట్టుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రేషన్ బియ్యం అక్రమంగా రవాణా చేస్తే ఉపేక్షించేది లేదన్నారు. దాడుల్లో కంభం మండలం వీఆర్వో సంఘం అధ్యక్షులు దాదా పీరా, వీఆర్వో పీర్‌సా, వెంకటేశ్వర్లు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఎరిక్షన్‌బాబు సొంత నిధులతో..

వినుకొండ రోడ్డుకు మరమ్మతులు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం పట్టణంలోని త్రిపురాంతకం-వినుకొండ రోడ్డులో అయ్యప్పస్వామి గుడి సమీపంలో ఇటీవల కురిసిన వర్షానికి నడిరోడ్డులో పెద్ద గుంత ఏర్పడింది. వర్షపు నీరంతా ఏర్పడి ప్రయాణికులకు తీవ్ర అసౌకర్యంగా మారుతుంది. ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. ఈ నేపథ్యంలో విషయం తెలుసుకున్న టిడిపి నియోజకవర్గ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు బుధవారం రూ.1.50 లక్షలు తన సొంత నిధులతో గుంతను పూడిపించి చిప్స్‌ను తోలించి రోడ్డు రోలర్ ద్వారా మరమ్మతులకు గురైన రహదారిని బాగు చేయించారు. ఎరిక్షన్‌బాబు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల వైసీపీ పాలనలో రోడ్డుకు తట్టమట్టి కూడా తోలలేదని చెప్పారు. నిత్యం ఈ రోడ్డుపై వందలాది వాహనాలు రాకపోకలు సాగిఇస్తుంటారని చెప్పారు. ప్రయాణికుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని మరమ్మతులు చేయించినట్లు తెలిపారు. తొందర్లోనే ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరు చేయించి

రోడ్డుకు మరమ్మతులు చేస్తున్న దృశ్యం

యర్రగొండపాలెం నుంచి త్రిపురాంతకం వరకు గల 19 కిమీ రహదారిని డబుల్ రోడ్డుగా మార్చేందుకు కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో ఈవోఆర్డీ ఈదుల రాజశేఖర్‌రెడ్డి, టిడిపి మండల కన్వీనర్ చేకూరి సుబ్బారావు, పట్టణ అధ్యక్షుడు మస్తాన్‌వలి, కార్యదర్శి దొంతా వెంకట్రావు గౌడ్, తెలుగు యువత జిల్లా నాయకులు షేక్ వలి, నాయకులు అనుమాలశెట్టి సుబ్బారావు, కంచర్ల సత్యనారాయణ గౌడ్, కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

రవణమ్మకు శాంతి సేవారత్న పురస్కారం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

మహాత్మాగాంధీ జయంతి, అంతర్జాతీయ అహింసా దినోత్సవం ముగింపు ఉత్సవాలను పురస్కరించుకొని మహాత్మాగాంధీ గ్లోబల్ శాంతి సేవారత్న అవార్డును వి.రవణమ్మ ముదిరాజ్‌కు తెలంగాణ శాసనమండలి డిప్యూటీ చైర్మన్, మాజీ ఎంపీ డాక్టర్ బండ ప్రకాష్, ఎమ్మెల్సీ బుగ్గారపు దయానంద్ గుప్తా, హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి చంద్రకుమార్ అందజేశారు. తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ వారి ఆధ్వర్యంలో బుధవారం బొగ్గులకుంటలోని తెలంగాణ సారస్వతి పరిషత్ ఆడిటోరియంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం రవణమ్మ ముదిరాజ్ మాట్లాడుతూ తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ వారు తెలుగు రాష్ట్రంలోని ఆంధ్రప్రదేశ్‌కు చెందిన తన సేవలను గుర్తించి తనకు మహాత్మా గాంధీ గ్లోబల్

రవణమ్మకు శాంతి పురస్కారం అందజేస్తున్న దృశ్యం

శాంతి సేవారత్న అవార్డును ఇవ్వడం చాలా సంతోషకరమని చెప్పారు. కార్యక్రమంలో సుప్రీంకోర్ట్ ఆఫ్ ఇండియా న్యాయవాది డిఎల్ పాండు, పి ఉజ్వల్ చందర్, డాక్టర్ రవితేజ, విద్యావేత్త సాదుల మధుసూదన్ ముదిరాజ్, బత్తుల హేమంత్, ఢిల్లీ శివకుమార్ పాల్గొన్నారు.

ఏఈ నాగేంద్రరెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

పెద్దారవీడు విద్యుత్ ఏఈగా నాగేంద్రరెడ్డి

ప్రజాశక్తి-పెద్దారవీడు

పెద్దారవీడు మండల విద్యుత్ శాఖ ఏఈగా యేర్వ నాగేంద్రరెడ్డి బుధవారం బాధ్యతలు చేపట్టారు. మొన్నటివరకు పెద్దదోర్నాల ఏఈగా పనిచేశారు. మార్కా పురం రూరల్ ఏఇగా, పెద్దారవీడు ఏఇగా ప్రస్తుతం బాధ్యతలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా నాగేంద్రరెడ్డి మాట్లాడుతూ రైతులకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా చర్యలు తీసుకుంటా మన్నారు. రైతుల సమస్యలను సకాలంలో పరిష్కరించేందుకు కృషి చేస్తానని చెప్పారు. ఏఇగా బాధ్యతలు చేపట్టిన నాగేంద్రరెడ్డికి వైడిపాడు ఎంపిటిసి పాపిరెడ్డి, టిడిపి కూటమి నాయకులు కోలగట్ల సత్యనారాయణరెడ్డి, జివి సత్యనారాయణ, నాగార్జునరెడ్డి, వెంకటనారాయణరెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.

అమానిగుడిపాడులో 'పొలం పిలుస్తోంది'

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

మండలంలోని అమానిగుడిపాడు, వాదంపల్లి గ్రామాల్లోని రైతుసేవా కేంద్రం వద్ద వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ముందుగా సాగులో ఉన్న మిరప, పత్తి, కంది, ఆముదం పంట పొలాలను క్షేత్రస్థాయిలో సందర్శించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి కెవి.శేషారెడ్డి మాట్లాడుతూ పత్తి పంట అధిక తేమ వల్ల మొక్కలు భూమి నుండి పోషకాలను గ్రహించే స్థితిలో ఉండవని చెప్పారు. ఇటువంటి పరిస్థితిలో మొక్కలు ఎర్రబడటం, వడలిపోవడం, ఎండిపోవడం జరుగుతుందన్నారు. దీని నివారణకు 20 గ్రాములు యూరియా లేదా 20 గ్రాముల పొటాషియం నైట్రేట్, 10 గ్రాములు మెగ్నీషియం సల్ఫేట్‌తో లీటర్ నీటి కలిపి 5 నుండి 7 రోజులు రెండు నుంచి మూడుసార్లు పిచికారీ చేయాలని తెలిపారు. కంది పైరులో ఎండు తెగులు వచ్చే అవకాశం ఉన్నందున రైతులు యాజమాన్య పద్ధతులు పాటించాలన్నారు. ఎస్సీ, ఎస్టీ రైతులకు సబ్సిడీపై తైవాన్స్ స్ప్రేయర్లు, పవర్ విడర్లు అందుబాటులో ఉన్నట్లు చెప్పారు. రైతులు వీటిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఉద్యాన అధికారి పి.ఆదిరెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారులు ఎల్.మాల్యాద్రిరెడ్డి, డి.ధనేశ్వర్‌నాయక్, రైతుసేవ కేంద్రం సిబ్బంది వివేక్ శిశిర, టి.రంగనాయకులు పాల్గొన్నారు.

రజక విద్యార్థుల అభివృద్ధే లక్ష్యం

ప్రజాశక్తి-మార్కాపురం

పేద కుటుంబంలోని రజక విద్యార్థుల అభివృద్ధే లక్ష్యమని 'రజక విద్యా సేవా సంక్షేమ సంఘ ఆంధ్రప్రదేశ్ అండ్ తెలంగాణా రాష్ట్రాల అధ్యక్షుడు దేవలూటి శంకర్ పేర్కొన్నారు. నిరుపేద కుటుంబాలు అభివద్ధి చెందాలంటే కేవలం విద్య వల్లనే అది సాధ్యం అవుతుందని గుర్తించినట్లు చెప్పారు. రజక వత్తిదారుల కుటుంబాలకు చెందిన పేద విద్యార్థులకు ఉన్నత విద్యా అవకాశాలు కల్పించి అభివద్ధి చెందే దిశగా ప్రోత్సహక బహుమతులను అందిస్తున్నామని తెలిపారు. తెలుగు రాష్ట్రాల్లో గత ఏడాది నుంచి ఉన్నత విద్య కోసం ప్రోత్సాహక బహుమతులు అందించినట్లు చెప్పారు. తల్లి లేదా తండ్రిని కోల్పోయిన విద్యార్థులకూ సాయం అందిస్తామన్నారు. రజక కుటుంబాల్లో ఆర్థికంగా బలపడిన వారు ఈ మంచి కార్యక్రమానికి సహకారం అందించాలన్నారు. వివరాల కోసం సెల్: 8096646072, 6304330529 నెంబర్లను సంప్రదించాలన్నారు.

రౌడీషీటర్లకు పోలీసుల కౌన్సెలింగ్

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

ఎస్పీ ఏఆర్ దామోదర్ ఆదేశాల మేరకు బుధవారం యర్రగొండపాలెం పట్టణంలోని పోలీస్ స్టేషన్‌లో పాత నేరస్తులు, సస్పెక్ట్ షీటర్లకు ఎస్సై పి.చౌడయ్య కౌన్సెలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్సై చౌడయ్య మాట్లాడుతూ చెడు అలవాట్లకు స్వస్తి చెప్పి సత్ప్రవర్తనతో మెలగాలని తెలిపారు. ఎవరైనా దానికి భిన్నంగా వ్యవహరిస్తే ఉపేక్షింది లేదని హెచ్చరించారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినా చర్యలు తప్పవన్నారు. పోలీస్ శాఖ ఆదేశాలు, సూచనలను పెడచెవిన పెట్టి ప్రజాశాంతికి భంగం కలిగిస్తే పీడీ యాక్ట్ నమోదు చేస్తామని తెలిపారు. అనుమానితుల కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచినట్లు చెప్పారు. రౌడీ షీటర్లుగా నమోదైన ప్రతిఒక్కరూ పోలీస్ స్టేషన్‌లో సంతకాలు చేస్తూ ఉండాలన్నారు. బయట ప్రాంతాలకు వెళ్లే సమయంలో స్టేషన్ అధికారి అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. రౌడీషీటర్ల కదలికలపై ఏదైనా అనుమానం వస్తే వెంటనే అదుపులోకి తీసుకొని బైండోవర్ చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

మండలంలోని కొర్రపోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని బంధం బావి గ్రామంలో సీజనల్ వ్యాధులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్ర్యమంలో సబ్ యూనిట్ ఆఫీసర్ రమేష్ బాబు, సూపర్ వైజర్ కందుల ఇశ్రాయేలు మాట్లాడుతూ వర్షాలు కురుస్తున్న కారణంగా మలేరియా, డెంగ్యూ, చికున్ గున్యా, మలేరియా, మెదడు వాపు వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. ఇంటింటికి తిరిగి ఫీవర్ సర్వే నిర్వహించారు. ఈ కార్ర్యమంలో ఏఎన్ఎం బేగం, ఆశాలు లక్ష్మీ దేవి, మరియమ్మ, చిన్ని బాయి పాల్గొన్నారు.

విద్యార్థులకు ఓపెన్‌హౌస్ ఏర్పాటు

ప్రజాశక్తి-పుల్లలచెరువు

పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ సూచనల మేరకు పుల్లలచెరువు పోలీస్ స్టేషన్ నందు బుధవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు పోలీస్ ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. పోలీసులు వినియోగించు ఆయుధాల పట్ల అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎస్సై సంపత్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

పాఠశాలలో నీటి పరీక్షలు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాల్లో విద్యార్థులు వినియోగించే మంచినీటి సామర్థ్యంపై బుధవారం గ్రామీణ నీటి సరఫరా శాఖ ఆధ్వర్యంలో పరీక్షలు నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలో నీటి నాణ్యతా పరీక్షలు చేయాలని నిర్ణయించారు. ట్యాబ్ మెంబర్లు వెంకట్, కిశోర్, కుమార్, బాలు నాయక్‌లు మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ పాఠశాలను సందర్శించి బోరు నీటి నాణ్యత పరీక్షలు చేయనున్నట్లు చెప్పారు.

చేతుల పరిశుభ్రతపై అవగాహన

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

హ్యాండ్‌వాష్ డే వారోత్సవాల్లో మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో హాండ్ వాష్ డేపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గిరిజన గురుకుల బాలుర పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఎంఈవో పి.ఆంజనేయులు మాట్లాడారు. కార్యక్రమంలో ఎంఈవో-2 మల్లూ నాయక్, పాఠశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ విజయ కుమార్, డెట్టాల్ బనీగా ఎన్జీవో ప్రతినిధి లక్ష్మి, ఉపాధ్యాయులు బేతం బాబు, శ్రీను నాయక్, అనితా బాయి, కోటి పాల్గొన్నారు.

వ్యాధుల పట్ల అవగాహన అవసరం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఈవోఆర్డీ ఈదుల రాజశేఖర్‌రెడ్డి తెలిపారు. బుధవారం యర్రగొండపాలెం పట్టణంలోని పంచాయితీ కార్యాలయంలో సీజనల్ వ్యాధుల పట్ల సచివాలయ సిబ్బంది ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలతో సర్పంచ్ రామావత్ అరుణా బాయి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ యర్రగొండపాలెం పట్టణంలోని అన్ని అంగన్‌వాడీ సెంటర్లలో పరిశుభ్రత పాటిస్తూ సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో శానిటేషన్, విద్యార్థుల వ్యక్తిగత పరిశుభ్రత, పిల్లలకు ఇచ్చే మెనూలో నాణ్యత ప్రమాణాలు పాటించాలన్నారు. ప్రతిరోజూ శానిటేషన్ చేయించాలని చెప్పారు. ఇంకుడు గుంతలు ఉంటే వాటిని శుభ్రం చేపిస్తూ అవసరమైన సమయంలో పంచాయతీ సిబ్బందిని ఉపయోగించుకోవాలని తెలిపారు. విద్యార్థులకు సరైన భోజనం పెట్టాలన్నారు. కోడి గుడ్లు ఉడికించిన తర్వాతనే విద్యార్థులకు అందజేయాలన్నారు. ప్రస్తుత సీజన్‌లో వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉంటూ అంగన్‌వాడీ కేంద్రాలను నిర్వహించాలని తెలిపారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

దుప్పట్లు అందజేస్తున్న షేక్ మహబూబ్

పేదలకు దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

దోస్తీ ఫౌండేషన్ చైర్మన్ షేక్ మహబూబ్ ఆధ్వర్యంలో ఒంగోలు నగరంలో డివైడర్లు ఫుట్‌పాత్ ల మధ్య రాత్రుళ్లు నిద్రిస్తున్న పేదలకు చలికి ఇబ్బంది పడకుండా దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మహబూబ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం చలికాలంలో నగరంలోని అనాథలకు చలికి ఇబ్బంది పడకుండా దుప్పట్లు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. పేదలకు విద్య, వైద్యం, జీవనోపాధికి తమ వంతు సహకారం అందిస్తున్నామని పేర్కొన్నారు. ఒంగోలు నగర అభివద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ళ సుబ్బారావు మాట్లాడుతూ ఏ దిక్కూ లేని నిస్సహాయులైన పేదలు చలికి ఇబ్బంది పడకుండా.. దోమలు కుట్టి వ్యాధుల బారిన పడకుండా దుప్పట్లు పంపిణీ చేయడం మానవత్వంతో కూడిన మంచి కార్యక్రమం అని దోస్తీ ఫౌండేషన్ నిర్వాహకులను ఆయన అభినందించారు. కార్యక్రమంలో నత్తల శ్రీనివాసరావు, షేక్ జానీ పాల్గొన్నారు.

పోలీస్‌స్టేషన్ ప్రాంగణంలో శుభ్రతా కార్యక్రమం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం పట్టణంలోని పోలీస్‌స్టేషన్‌లో పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా బుధవారం పోలీస్‌స్టేషన్ పరిసరాలను సిఐ ప్రభాకరరావు, ఎస్సై పి.చౌడయ్య ఆధ్వర్యంలో శుభ్రం చేయించారు. ప్రాంగణంలో కొన్ని చోట్ల స్థలం గుంతలుగా ఉండి వర్షపు నీరు నిలవడంతో వారి సొంతనిధులతో ట్రాక్టర్ల ద్వారా మోరస మట్టి తొలించి చదును చేయించారు. పరిసరాలను పరిశుభ్రం చేయించారు. గడ్డి, పిచ్చిమొక్కలను తొలగించారు.

'కరివెన' సత్రాల సలహాదారులుగా జగన్నాథ్

ప్రజాశక్తి-మార్కాపురం

కరివెన సత్రాల నిర్వహణ సలహాదారులుగా మార్కాపురం పట్టణానికి చెందిన జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత టి.ఎన్. జగన్నాథ్ నియమితు లయ్యారు. ఈ మేరకు కరివెన సత్రాల కార్యదర్శి డాక్టర్ వేణుగోపాల్ బుధవారం నియామకపు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా జగన్నాథ్‌కు పలువురు బ్రాహ్మణ సంఘాల నాయకులు అభినందనలు తెలిపారు.

జగన్నాథ్

మద్యంకు వ్యతిరేకంగా రోడ్డుపై బైఠాయించిన మహిళలు

మద్యం షాపు తొలగించాలని ఆందోళన

ప్రజాశక్తి - కొల్లూరు

స్థానిక గౌడపాలెం దగ్గర నూతనంగా ఏర్పాటు చేసిన మద్యం షాపు అక్కడి నుండి తొలగించాలని కోరుతూ మహిళాలు నిరసన వ్యక్తం చేశారు. నివాస గృహాల దగ్గర మద్యం షాపు పెట్టొద్దని పేర్కొన్నారు. ఊరిబయట పెట్టుకోవాలని మెయిన్ రోడ్డుపై రెండు గంటల పాటు మహిళలు బైఠాయించారు. దీంతో ఇరువైపుల ట్రాఫిక్కు స్తంభించడంతో పోలీసులు జోక్యం చేసుకొని పరిష్కరిస్తామని నచ్చజెప్పడంతో ధర్నా విరమించారు.

స్కూల్ గేమ్స్ పోటీల్లో చందలూరు విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - పంగులూరు

బహుమతులు సాధించిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వ ర్యంలో ఒంగోలు మినీ స్టేడియంలో నిర్వహించిన యోగ పోటీల్లో మండ లంలోని చంద లూరు జెడ్పి ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. అండర్ 14 క్యాటగిరిలో పాఠశాలకు చెందిన నాయిపాము శృతి మొదటి స్థానం సాధించగా, కె సరిత ద్వితీయ, ఎన్ భవ్యశ్రీ తృతీయ స్థానం, అండర్ 14 బాలుర విభాగంలో ఎం వెంకటేష్, అండర్ 17 క్యాటగిరీలో ఎన్ ప్రీతి రిథమిక రాష్ట్రస్థాయి పోటీలకు, అండర్ 17లో స్టాండ్ బైలో ఎ లిఖిత, ఎం రత్నకుమారి ఎంపికయ్యారు. నవంబర్ 2, 3తేదీల్లో నెల్లూరులో స్టేట్ మీట్ జరగనున్నట్లు పిడి కొండా ప్రతిమ తెలిపారు.

నిఘా కెమెరాలు ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి - ఇంకొల్లు

స్థానిక ఆర్టిసి బస్టాండును ఎస్ఐ సురేష్ బుధవారం పరిశీలించారు. ప్రయాణికుల భద్రత దృష్ట్యా బస్టాండులో ఆధునిక కెమెరాలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. ఎస్పీ ఆదేశాల మేరకు కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. బస్టాండులో ఇటీవల జరుగుతున్న సంఘటనలు ఎప్పటి కప్పుడు సమాచారం తెలుస్తుందని తెలిపారు. ప్రయాణికుల సంఘం అధ్యక్షులు మోహనకృష్ణ, కంట్రోలర్ బాబు పాల్గొన్నారు.

విద్యార్థులు ఇష్టంగా చదవాలి

ప్రజాశక్తి - అద్దంకి

విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని, అన్ని రంగాల్లో దేశానికి ఉత్తమ సేవలు అందించాలని గైనకాలజిస్ట్ డాక్టర్ జైనభా అన్నారు. పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులకు నాసా కిట్లను బుధవారం అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రవీంద్రబాబు, ఎజిఎం అంజయ్య, ఆర్ఐ అనిల్ కుమార్, కో ఆర్డినేటర్ శ్రీనివాసులు, వైస్ ప్రిన్సిపాల్ అంజూమ్, గిరిబాబు, కోటయ్య పాల్గొన్నారు.

26న మధుర స్మృతులు సభ

ప్రజాశక్తి - అద్దంకి

ప్రతిభామూర్తుల మధురస్మృతులు 36వ సభ పట్టణములోని చిన్ని శాంతయ్య, పిచ్చమ్మ సేవా సభలో పౌరాణిక బ్రహ్మ సినీ దర్శకులు కమలాకర కామేశ్వరరావు కళా వేదికలో శనివారం నిర్వహిస్తున్నట్లు ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం బాధ్యులు కోటయ్య తెలిపారు. అక్కినేని నాగేశ్వరరావు నటించిన ప్రేమాభిషేకం చిత్రపై లక్కరాజు శ్రీనివాసరావు సమీక్ష చేస్తారన్నారు. సభలో వీరబల్లి సుబ్బారావును సన్మానించనున్నట్లు తెలిపారు.

వరిలో ఎలుకల నిర్మూలనతో పంటకు రక్షణ

ఎలుకల ముందుపై వివరిస్తున్న భట్టిప్రోలు ఎఒ వాణిశ్రీ

రైతులతో మాట్లాడుతున్న అద్దంకి ఎఒ కొర్రపాటి వెంకటకృష్ణ

ప్రజాశక్తి - వేమూరు

మండలంలోని భూతుమల్లి, చంపాడు గ్రామ్మాల్లో పొలంపిలుస్తుంది కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఎడిఎ ప్రవీణ సామూహిక ఎలుకల నివారణపై అవగాహన కల్పించారు. బ్రోమోడియాలిన్ అనే ఎలుకల మందు కలిపి నూకలను పొట్లాలు కట్టి రైతులకి ఇచ్చారు. అన్ని గ్రామాల్లో ఎలుకల మందు పంపిణి చెశారు. ఎఒ చందవోలు సునీత మాట్లాడుతూ అధిక ఎరువులు, అధిక పురుగు మందులు వాడడం వలన జరిగే నష్టాలు వివరించారు. పురుగు మందులు పిచికారికి తీసుకోవాల్సిన జాగర్తలు తెలిపారు.

భట్టిప్రోలు : ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో వరి పొట్ట దశలో ఉండగా పైరు ఎలుకల బారిన పడి రైతులను తీవ్ర నష్టాలకు గురిచేస్తుందని బిపిఎం వాణిశ్రీ అన్నారు. బ్రోమోడయోలిన్ ఎలుకల ముందును కలిపే విధానాన్ని రైతులకు బుధవారం వివరించారు. ఎంపిపి డివి లలిత కుమారి, జడ్పిటిసిటి ఉదయ్ భాస్కరి మాట్లాడుతూ రైతులంతా ఒకేరోజు అధికారులు సూచించిన విధంగా కలుపుకొని పొలాల్లో ఎలుకలు సంచరించి ప్రాంతాల్లో మందు వేసి ఎలుకలు నిర్మూలించుకుని పంట కాపాడుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ మేరుగ రంగారావు, వ్యవసాయాధికారి జి మీరయ్య, విహెచ్ ఎ జ్యోతి, విఆర్ఒ సురేష్ పాల్గొన్నారు.

నగరం : మండలంలోని రైతు సేవా కేంద్రంలో సామూహిక ఎలుకల నివారణ, పొలం పిలుస్తోంది కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఎఒ వి రమేష్ బాబు పెదమట్లపూడి, ఈదుపల్లి గ్రామాల్లో రైతులకు ఎలుకల నివారణపై అవగాహన కల్పించారు. ఎరను తిన్న ఎలుక 72గంటల వ్యవధిలో మరణిస్తుందని తెలిపారు. రైతులు అందరూ ఒకేరోజు మందు పెడితే పంటను రక్షించుకో వచ్చని తెలిపారు. కార్యక్రమంలో ఎఇఒ కె నాగ శ్రీనివాసరావు, విఎఎ, విఆర్ఎలు పాల్గొన్నారు.

చెరుకుపల్లి : రైతులు అందరూ ఒకేసారి ఎలుకల నివారణ మందు వాడాలని అద్దంకి ఎడిఎ కె ధనరాజు సూచంచారు. కార్యక్రమానికి పర్యవేక్షకులుగా హాజరైన అద్దంకి ఎడిఎ ధనరాజు రైతులకు సూచనలు చేశారు. బ్రోమోడయోలోన్ ఎలుకల మందును రైతులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎఒ టి బాలాజీ గంగాధర్, ఎఇఒలు మాధవి, ప్రియాంక, విఎఎలు పాల్గొన్నారు.

కొల్లూరు : మండలంలోని అనంతవరంలో సామూహిక ఎలుకల నివారణపై బుధవారం అవగాహన కల్పించారు. ఎఒ ఆర్ వెంకటేశ్వరరావు, బాపట్ల డిఆర్సి ఎడిఎ హుస్సేన్ సామూహిక ఎలుకల నివారణ, సమగ్ర సస్య రక్షణ పద్ధతులు, సాగు పద్ధతి, యాంత్రిక పద్ధతులు, జీవ పద్ధతులు, రసాయన పద్ధతులను రైతులకు వివరించారు. జీవ పద్ధతి ఎలుకలకు సహజ శత్రువులైన గుడ్లగూబలు ఉపయోగించవచ్చని అన్నారు. రసాయన పద్ధతులు బ్రోమోడయోలిన్ ఎలుకుల బొరియల్లో పెట్టాలని చెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్, గ్రామ పెద్దలు, విఎఎ సాంబ నాయక్ పాల్గొన్నారు.

నిజాంపట్నం : రైతులు సామూహిక ఎలుకల నిర్మూలన చర్యలు చేపట్టాలని ఎఒ కె శారద సూచించారు. మండలంలోని రైతు సేవ కేంద్రాల్లో సామూహిక ఎలుకల నిర్మూలన మందును బుధవారం అందజేశారు. బొరియల్లో పెట్టే విధానంపై రైతులకు వివరించారు. ఎలుకల వల్ల పంట నష్టం ఎక్కువగా ఉంటుందని అన్నారు. సకాలంలో నిర్మూలన చేపట్టాలన్నారు. మండలంలోని అముదాలపల్లి రైతు సేవ కేంద్రంలో ఎడిఎ డీఆర్సీ రత్న కుమారి ఎలుకుల నిర్మూలన మందు అందజేశారు.

కర్లపాలెం : రైతులు సామూహికంగా ఎలుకల నివారణ చేపడితేనే పూర్తి స్థాయిలో ఫలితం ఉంటుందని ఎఒ సుమంత్ కుమార్ అన్నారు. మండలంలోని రైతు సేవా కేంద్రాల పరిధిలో రైతులకు ఎలుకల నివారణ మందు బుధవారం పంపిణీ చేశారు. మందు తిన్న ఎలుకలు ఒక వారం వ్యవధిలో రక్త స్రావం ఆగక మరణిస్తాయని తెలిపారు. మందు తిన్న ఎలుకలు వెంటనే చావలేదని, కావున మందు పని చేయలేదని అపోహలు పెట్టుకోవద్దని రైతులకు తెలిపారు. కార్యక్రమంలో టెక్నికల్ ఎఒ తిరుమలరావు, విస్తరణ అధికారి భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

పర్చూరు : మండలంలోని తిమ్మరాజుపాలెం, చిన్ననందిపాడు గ్రామల్లోని రైతు సేవా కేంద్రంలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. రైతులు ఈ పంట నమోదు చేసుకోవాలని ఇన్‌ఛార్జి ఎఒ ఎన్ మేరమ్మ తెలిపారు. అననదాత సుఖీభవ ఆర్థిక సహాయం రూ.20వేలు ప్రభుత్వం అందజేస్తుందని తెలిపారు. పొగాకు, శనగ పంటల సాగు మెళుకువలు వివరించారు. కార్యక్రమంలో తిమ్మరాజుపాలెం సర్పంచ్ నిడమానూరు ఖాజాభి, ఉప సర్పంచ్ చెన్నుపాటి కిషోర్, చిన్న నందిపాడు సర్పంచ్ మువ్వా వెంకట శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ కొత్త రత్నకుమారి, విఎఎ తిరుమలశెట్టి గిరిధర్, డి ఝాన్సీ, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది సుజాత పాల్గొన్నారు.

అమర్తలూరు : మండలంలోని అన్ని గ్రామాల్లో ఎలుకల నివారణ బ్రోమోడయోలిన్ ముందు సామూహికంగా అమలు చేయాలని ఎఒ ఉయ్యూరు లోకేశ్వరి తెలిపారు. మందు కలిపే విధానాన్ని రైతులకు వివరించారు. తహశీల్దారు నెహ్రూ బాబు రైతులకు సూచనలు చేశారు. ఖరీఫ్ సీజన్లో పొట్ట దశలో ఉన్న వరి పైరుకు ఎలుకల బెడద అధికంగా ఉంటుందని అన్నారు. దాని నివారణకు రైతులంతా ఒకేసారి మందులు వినియోగించడం ద్వారా కొంతవరకు ఎలుకల బెడద తగ్గుతుందన్నారు. మండలంలోని ఇంటూరు, తురిమెళ్ళ, ఎలవర్రు గ్రామాల్లో నిర్వహించారు. మానిటరింగ్ అధికారి నాగేశ్వరరావు, ఎంపిఇఒలు శ్రీకాంత్, లక్ష్మీ ప్రసన్న పాల్గొన్నారు.

ఇంకొల్లు : రసాయన ఎరువులు బదులు సేంద్రియ ఎరువులు వాడాలని ఎఒ పి వేణుగోపాల్ అన్నారు. మండలంలోని సుబ్బారెడ్డిపాలెం, పెద్దనక్కలపాలెం గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. దెబ్బతిన్న మిరప మొక్కలు కూలిపోకుండా బ్లైటెక్స్ వాడాలని అన్నారు. మిరప మొక్కలు వడలి పోకుండా ఉండటానికి పొటాషియంనైట్రేట్ పిచికారి చేయాలని అన్నారు. ఎఒతో మార్కెటింగ్ శాఖ సహాయ అధికారులు, ఆయా గ్రామాల పశు సహాయకులు, వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

అద్దంకి : మినుములో పల్లాకు తెగులు నివారించుకోవాలని ఎఒ కొర్రపాటి వెంకటకృష్ణ సూచించారు. మండలంలోని తిమ్మాయపాలెం, రామాయపాలెం గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం బుధవారం నిర్వహించారు. పంటలపై రైతులకు సూచనలు, సలహాలు ఇచ్చారు. పల్లాకు తెగులు సోకిన మొక్కలు పసుపు వర్ణంలో మారి ఎండిపోతాయని తెలిపారు. థయోమిథాక్సం అనే మందు ఎకరాకు 100 గ్రాములు లేదా అసిటామి ఫ్రైడ్ అనే మందు ఎకరాకు 100 గ్రాములు పిచికారీ చేసుకోవాలని సూచించారు. ఎకరాకు 20 పసుపు అట్టలు పెట్టుకోవాలని తెలిపారు. రాయితీపై శనగ విత్తనాలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. సర్పంచ్ సంగం రామాంజనేయరెడ్డి, అంగలకుర్తి హనుమంతరావు, రాజశేఖరరెడ్డి, ఎఇఒ కోటేశ్వరరావు, విఎఎ ఖాజాబీ పాల్గొన్నారు.

రైతులతో మాట్లాడుతున్న నగరం ఎఒ వి రమేష్‌బాబు

రైతులతో మాట్లాడుతున్న నిజాంపట్నం ఎఒ కె శారద

ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆర్థిక సాయం

ప్రజాశక్తి - కర్లపాలెం

మానవతా దృక్పథంతో కష్టాల్లో ఉన్న నిరుపేదలకు ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో సహాయ సహకారం అందిస్తున్నట్లు ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ సభ్యులు నందిపాటి శ్రీరామ్ సునీల్ అన్నారు. మండలంలోని గణపవరం గ్రామం దేవుడు మాన్యంలో నివసిస్తున్న యశ్వంత్ కుమార్ అనే బాబు పుట్టిన ఐదేళ్ల నుండి పక్షవాతంతో పూర్తిగా మంచానికి పరిమితం కావడంతో బాలునికి బుధవారం ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శ్రీరామ్ సునీల్ మాట్లాడుతూ స్నేహితులందరూ కలిసి ఒక ఆర్గనైజేషన్ ఏర్పాటు చేసి అనారోగ్యంతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న వారికి, రోడ్డు ప్రమాదాల బారిన పడ్డ బాధితులకు, అగ్ని ప్రమాద బాధితులకు తమ వంతు సహాయ సహకారం అందించడం ఎంతో సంతోషాన్ని కలిగిస్తుందని అన్నారు. తమ సభ్యులను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నట్లు గౌరవ అధ్యక్షులు వేజెండ్ల శ్రీనివాసరావు అన్నారు. పక్షవాతంతో పూర్తిగా మంచాన పడ్డ బాలుడికి ఆర్థిక సహాయం అందించేందుకు పలువురు దాతలు ముందుకు రావాలని కోరారు. తల్లి లేనిదే బాలుడు ఏమీ చేయలేని పరిస్థితుల్లో ఉన్నాడని అన్నారు. కేవలం పెన్షన్‌తో తల్లి, బాలుడు జీవిస్తున్నారని అన్నారు. ఏటువంటి పని చేసుకోలేని ఆ కుటుంబానికి దాతలు ముందుకు వచ్చి సహాయం అందిస్తే వారి కష్టాన్ని తీర్చిన వారవుతామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆర్గనైజేషన్ అధ్యక్షులు బండ్రెడ్డి గోపి, ట్రెజరర్ జోగి సువర్ణరాజు, మద్దిబోయిన గోపి, చెల్లి అశోక్ కుమార్, బండ్రెడ్డి అంకమ్మరావు, యాశం రాజారమేష్, బండి శ్రీనివాసరావు, బీమా కోటేశ్వరరావు, కందుల శ్రీకాంత్ పాల్గొన్నారు.

గ్రామసభలు సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి - వేమూరు

రైతుల నుండి వివరాల సేకరిస్తున్న ఆర్డీఒ రామలక్ష్మి

గత ప్రభుత్వ పాలనలో భూములు రీ సర్వే చేసిన గ్రామా ల్లో రైతులు ఏమైనా సమస్యలు ఉంటే గ్రామ సభల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని రేపల్లె ఆర్డీఒ ఎం రామలక్ష్మి సూ చించారు. మండలంలోని పోతు మర్రు గ్రామంలో బుధవారం జరిగిన గ్రామ సభలో ఆమె మాట్లాడారు. తహశీల్దారు సుశీల అధ్యక్షతన జరిగిన సభలో రైతులు వివిధ రకాల సమస్యలు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. సర్వే నంబర్ల ప్రకారం భూములు రీ సర్వే చేసి రాళ్ళ పాతి నప్పటికీ రైతులకు చెందిన భూముల్లో వ్యత్యాసాలు నెలకొన్నాయని సూచించారు. రైతులు వ్యక్తం చేసిన సమస్యలు పరిష్కరించేందుకు అధికారులు చర్యలు చేపట్టాలని ఆర్డిఓ సూచించారు. మండల సర్వేయర్, విఆర్ఒలు, గ్రామ సర్వేయర్లు పాల్గొన్నారు.

కొల్లూరు : మండలంలోని బొద్దులూరుపాడు గ్రామంలో తహశీల్దారు బి వెంకటేశ్వర్లు అధ్యక్షతన భూముల రీ సర్వేపై గ్రామసభ బుధవారం నిర్వహించారు. సమావేశంలో 36 అర్జీలు అందాయి. సమావేశంలో డిప్యూటీ తహసిల్దార్ ఎన్ శ్రీనివాసరావు, సర్వేయర్ రామాంజనేయులు పాల్గొన్నారు.

ముద్దాయి వివరాలు వెల్లడిస్తున్న సిఐ శేషగిరిరావు

హత్య కేసులో నిందితుడు అరెస్ట్

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

వివాహేతర సంబంధం కొనసాగించడం లేదని ఓ మహిళను కిరాతకంగా హత్య చేసిన కేసులో నిందితుడిని అరెస్ట్ చేసినట్లు మార్టూరు అర్బన్ సీఐ మాదినేని శేషగిరిరావు తెలిపారు. తన కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలోని డేగరముడి గ్రామానికి చెందిన సూరేపల్లి మేరీ (27) భర్తతో ఏర్పడిన కలహాల నేపథ్యంలో తండ్రి వద్ద తన ఇద్దరు పిల్లలతో కలిసి నివాసం ఉంటుంది. ఈ నేపథ్యంలో రెండేళ్ల క్రితం తండ్రితో కలిసి పొగాకు పనులకు కూలిగా వెళ్లిన నేపథ్యంలో అక్కడ పరిచయమైన కొరిశపాడు మండలం ఎర్రపాలెం గ్రామానికి చెందిన కండె వరప్రసాద్‌తో సహజీవనం చేస్తుంది. ఇటీవల తండ్రికి ఆరోగ్యం బాగోలేకపోవడంతో తిరిగి డేగరముడి గ్రామానికి వచ్చి తండ్రితో ఉంటుంది. ఎన్ని సార్లు పిలిచినా తన వద్దకు రాకపోవడంతో మేరీపై అనుమానం పెంచుకున్నవం ప్రసాద్ ఈ నెల 20న ఆదివారం రాత్రి పక్కా ప్రణాళికతో డేగరముడి మేరీ ఇంటికి వచ్చి ఓ పథకం ప్రకారం కంట్లో కారం చల్లి కత్తితో విచక్షణారహితంగా దాడి చేయడంతో ఆమె చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందారు. వెంటనే స్పందించిన మార్టూరు అర్బన్ సిఐ కేసు నమోదు చేసి నిందితుడి కోసం గాలించారు. మేదరమెట్ల నుండి తమ్మవరం వెళ్లే దారిలో బస్సు షెల్టర్ వద్ద పోలీసులను చూసి పారిపోతుండగా అదుపులోకి తీసుకొని అద్దంకి కోర్టులో హాజరు పర్చగా రిమాండ్ విధించినట్లు సీఐ తెలిపారు.

పోలీసు త్యాగాలపై విద్యార్థులకు ప్రదర్శిస్తున్న చిత్రం

పోలీసు త్యాగాలపై చలనచిత్ర ప్రదర్శన

ప్రజాశక్తి - కారంచేడు

పోలీసు అమరవీరుల దినోత్సవం సందర్భంగా మండలంలోని కుంకలమర్రు జెడ్‌పి ఉన్నత పాఠశాల్లో పోలీసు త్యాగాలపై విద్యార్థులకు చలనచిత్రం బుధవారం ప్రదర్శించారు. శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసుల పాత్ర ఎలా ఉంటుంది, అత్యవసర సమయాల్లో ఎటువంటి త్యాగాలు చేస్తారనే అంశంపై విద్యార్థులకు అవగాహన కోసం చలనచిత్రం ప్రదర్శించారు.ద

అడుసుమల్లిలో 35 అర్జీలు స్వీకరణ

ప్రజాశక్తి - పర్చూరు

భూముల రీ సర్వే పూర్తయిన అడుసుమల్లి గ్రామంలో బుధవారం నిర్వహించిన రెవెన్యూ గ్రామ సభలో 35మంది వివిధ రకాల భూ సమస్యలపై వినతి పత్రాలు అందజేసినట్లు తహశీల్దారు బ్రహ్మయ్య తెలిపారు. విస్తీర్ణంలో తేడాలు ఉన్నాయని 26 అర్జీలు, ఉమ్మడి భూ సమస్యలకు సంభందించి 9 అర్జీలు స్వీకరించినట్లు వివరించారు. కార్యక్రమంలో ఇన్స్‌పెక్టర్ ఆఫ్ సర్వే ఎండి అల్తాఫ్, ఉప సర్పంచ్ అడ్డగడ వెంకటేశ్వర్లు, మండల సర్వేయర్ బాలాంజనేయులు, ఎంఆర్ఐ ప్రేమ్ కుమార్, విఆర్‌ఒలు పాల్గొన్నారు.

చీరాల : స్థానిక ఉజిలిపేట సచివాలయంలో పేరాల రీ సర్వేకు సంబందించిన గ్రామ సభ నేడు ఉదయం జరుగుతుందని తహశీల్దారు గోపికృష్ణ తెలిపారు. సభను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామ సభలో రైతులకు ఏవైనా రీ సర్వే సంబంధిత సమస్యలు ఉంటే అర్జీలు పెట్టుకోవచ్చని తెలిపారు.

బురద రోడ్డులో వాహనదారుల అవస్థలు

ప్రజాశక్తి - పర్చూరు

పర్చూరు, గుంటూరు ఆర్ అండ్ బి రోడ్డులో అరుసుమల్లి జడ్పీ ఉన్నత పాఠశాల సమీపంలో చిన్న వంతెన రెండేళ్ల క్రితం నిర్మించారు. వంతెన నిర్మించేటప్పుడు రోడ్డును రెండు వైపుల డైవర్షన్ ఇచ్చేందుకు తవ్వేశారు. వంతెన నిర్మాణం అనంతరం వంతెనకు రెండు వైపులా అప్రోచ్ రోడ్డును కలపడం వదిలేశారు. దీంతో పెద్దపెద్ద గోతులు పడ్డాయి. నిర్మాణం పూర్తయిన తర్వాత ఈ గోతులను బండరాళ్లతో కొద్దిపాటి కంకరతో పూడ్చి రోడ్డు వేయటం వదిలేశారు. ఈ రోడ్డులో పర్చూరు, గుంటూరు ఆర్టీసీ బస్సులు 20 నిమిషాల వ్యవధిలో ఒకటి చొప్పున రాకపోకలు జరుగుతుంటాయి. రాజధానికి వెళ్లాలన్నా గుంటూరు, విజయవాడ వెళ్లాలన్నా ఈ రోడ్డులో వాహనాలు ఎక్కువ రాకపోకలు సాగిస్తుంటాయి. ఈ వర్షాల కారణంగా వంతెనకు ఇరువైపులా రోడ్డు బురదమయంగా మారింది. దీంతో భారీ వాహనాలు ద్విచక్ర వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. లోడుతో వచ్చే వాహనాలు ఈ గుంటల్లో పడి ఇరుక్కు పోయిన సందర్భాలు ఉన్నాయి. ద్విచక్ర వాహనదారులు

అధ్వాన్నంగా పాతమద్రాసు రోడ్డు దుస్థితి

వెళ్లేటప్పుడు పెద్ద వాహనాలు గుంతల్లో పడి ఆ బురద నీరు ఆ వాహనాలపై పడి బట్టలు మీద పడి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాత్రి సమయంలో ప్రయాణం ఇబ్బందికరంగా ఉందని ప్రయాణికులు వాపోతున్నారు. ఈ బురదమయమైన రోడ్డులో ప్రయాణం ఏమాత్రం బండి జారిన ప్రమాదాలు జరిగే ప్రమాదం ఉందని ప్రయాణికులు వాపోతున్నారు. వెంటనే ఆర్ అండ్ బి అధికారులు స్పందించి వంతెనకు రెండు వైపుల రోడ్డును వెంటనే నిర్మాణం చేపట్టాలని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బండి శంకరయ్య కోరారు. ప్రమాదాలు బారిన పడక ముందే స్పందించాలని అన్నారు.

విధుల్లోకి తీసుకోవాలని యానిమేటర్ల వినతి

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండల సమైక్యలో డ్వాక్రా యానిమేటర్లుగా ఎన్నో ఏళ్లుగా పనిచేస్తున్న పలువురిని కూటమి ప్రభుత్వం తొలగించింది. మండలంలోని ఐలవరం నుండి ఇద్దరు, పల్లెకోన గ్రామంలో ఇద్దరు, కోళ్లపాలెం గ్రామానికి చెందిన ఒకరు కలిపి ఐదుగురు యానిమేటర్లు కోర్టును ఆశ్రయించారు. ఎన్నో ఏళ్లుగా యానిమేటర్లుగా జీవనం కొనసాగిస్తున్నామని, ప్రభుత్వం మారిందని తమను తొలగించడం సరికాదటూ కోర్టును ఆశ్రయించగా వీరిని మళ్లీ విధుల్లోకి తీసుకోవాలని కోర్టు నుండి ఆర్డర్ మంజూరైన కోర్టు కాఫీలను ఎపిఎం శ్రీమన్నారాయణకు అందజేసేందుకు ప్రయత్నించారు. అందుకు ఎపిఎం తీసుకొనేందుకు నిరాకరించారు. సంబంధం లేదని అంటారేమిటని యానిమేటర్లు ఎపిఎంతో వాగ్వివాదానికి దిగారు. దీంతో తనకు ఎలాంటి సంబంధం లేదంటూ ఎపిఎం అక్కడి నుండి వెళ్లిపోయారు. తమను అకారణంగా తొలగించడమే కాక ఇప్పుడు కోర్టు నుండి ఆర్డర్ తెచ్చుకున్నప్పటికీ ఎపిఎం తమను పట్టించుకోకుండా సంబంధం లేదని వెళ్లిపోవడం ఏమిటని ప్రశ్నించారు. దీంతో కోర్టు నుండి ఆర్డర్ తెచ్చుకున్న యానిమేటర్లు వారి విఒ గ్రూపు అధ్యక్షులు, సభ్యులను కలసి ఎపిఎం యాని

ఎపిఎంతో మాట్లాడుతున్న యానిమేటర్లు

మేటర్ల తొలగింపు వ్యవహారం తనకు తెలియదని, మీకున్న విఒ సభ్యులే వద్దని తీర్మానం చేసి ఇచ్చినట్లుగా చెబుతున్నాడేమిటని వారిని నిలదీశారు. దీంతో విఒ సభ్యులు కొందరు తమను తొలగిస్తున్నట్లు తాము ఎలాంటి తీర్మానం చేయలేదని, ఈ వ్యవహారంలో ఎపిఎం తమను బెదిరించి బలవంతంగా సంతకాలు చేయించుకున్నట్లు చెప్పటం గమనార్హం. అధికార పార్టీ నాయకుల ఒత్తిళ్లకు తలొగ్గి ఎపిఎం విఒ సభ్యులతో సంబంధం లేకుండా తమను బలవంతంగా తొలగించాడని ఆరోపించారు. ఐలవరంకు చెందిన ధోని భాగ్యలక్ష్మి, సుజాత, పల్లెకోనకు చెందిన రుతుమ్మ, కోళ్లపాలెంకు చెందిన కంచర్ల శ్రీలత, పల్లెకోనకు చెందిన రాణి కోర్టు నుండి ఆర్డర్ తెచ్చుకున్నారు.

ఖోఖో బాలబాలికల జట్లు ఎంపిక

ప్రజాశక్తి - పంగులూరు

ఉమ్మడి ప్రకాశం జిల్లా అండ్ -14, అండర్- 17 బాల, బాలికల ఖో ఖో జట్ల ఎంపిక స్థానిక మాగుంట సుబ్బరామిరెడ్డి, బాచిన నారాయణమ్మ జూనియర్ కళాశాల్లో బుధవారం నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా 200 మంది బాలికలు, 150 మంది బాలురు హాజరయ్యారు. నాలుగు జట్లను ఎంపిక చేసినట్లు రాష్ట్ర ఖోఖో కార్యదర్శి మేకల సీతారామరెడ్డి తెలిపారు. ఎంపికలు ఖో ఖో జిల్లా కార్యదర్శి బి కాశీ విశ్వనాథరెడ్డి, పిడి కె హనుమంతరావు, పిడి వి రఘుబాబు, పిఈటి సావిత్రమ్మ, పీఈటి రమాదేవి, పిడి, ప్రకాశం జిల్లా జట్ల ఖోఖో కోచ్ లక్ష్మీనారాయణరెడ్డి పాల్గొన్నారు. ఎంపికైన క్రీడాకారులను స్కూల్ గేమ్స్ జిల్లా సెక్రెటరీ హాజీరా బేగం, ప్రిన్సిపాల్ మేకల ఉషారాణి, తెలుగు యువత మండల అధ్యక్షులు రావూరి రమేష్ బాబు, రోటరీ క్లబ్ బాధ్యులు

రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైన విద్యార్థులు

చిలుకూరి వీరరాఘవయ్య అభినందించారు. రాష్ట్ర స్థాయిలో ప్రథమ బహుమతి సాధించాలని ఆశీర్వదించారు. కార్యక్రమంలో రాష్ట్ర వ్యాయామ ఉపాధ్యక్షులు వై సీనయ్య, పోలినేని కోటేశ్వరరావు, పిడి దామోదరరెడ్డి, పిడి గురవయ్య, పిడి సుబ్రహ్మణ్యం, పిడి చిట్టి మమత పాల్గొన్నారు.

డిఎస్‌సి ఉచిత శిక్షణకు 25 వరకు దరఖాస్తు గడువు

ప్రజాశక్తి - బాపట్ల

టెట్ రాసిన ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు గిరిజన, సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో డిఎస్‌సి ఉచిత శిక్షణకు దరఖాస్తు చేసుకునేందుకు 25వరకు అవకాశం కల్పించాలని జిల్లా సాంఘిక సంక్షేమ సాధికారత అధికారి జె రాజ దెబోరాకు బాపట్ల భావపురి విద్యా సంస్థల ప్రిన్సిపల్ ఆవుల వెంకటేశ్వర్లు బుధవారం వినతి

వినతి పత్రం అందిస్తున్న నిర్వాహకులు

పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల 25వరకు ఉచిత డీఎస్సీ శిక్షణకు ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకునేందుకు గడువు పెంచినట్లు తెలిపారు. కో ఆర్డినేటర్ జబ్బీర్, కార్యాలయ బాధ్యులు శ్రీనివాసరావు, ఉచిత డీఎస్సీ పరీక్షలుకు హాజరుకానున్న అభ్యర్థులు పాల్గొన్నారు.

తనిఖీ చేస్తున్న విజిలెన్స్ అధికారులు

అంబేద్కర్ లేఔట్‌లో విజిలెన్స్ విచారణ

ప్రజాశక్తి - వేటపాలెం

స్థానిక రైల్వే ట్రాక్ పడమర వైపు ఉన్న జగనన్న అంబేద్కర్ లేఔట్‌లో విజిలెన్స్ పోలీసులు బుధవారం విచారణ నిర్వహించారు. లేఔట్లో 22ప్లాట్లను ఉద్యోగస్తులై ఉండి బినామీ పేర్లతో లబ్ధి పొందారనే అభియోగంపై నాలుగేళ్ల క్రితమే విజిలెన్స్‌కు ఫిర్యాదు చేశారు. దీర్ఘకాలగా ఈ విషయం పెండింగ్లో ఉండటంపై సంబంధిత ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఒంగోలు విజిలెన్స్ పోలీసులు క్షుణ్ణంగా విచారణ చేపట్టారు. వేటపాలెం సర్వే నెంబర్ 243 సోన పోరంబోకు భూమి 75సెంట్లు 50ఏళ్ల క్రితం వేటపాలెం పోలీస్ క్వార్టర్స్‌కు కేటాయించారు. అప్పటి పోలీసులు సుముఖం వ్యక్తం చేయకపోవడంతో ఆ స్థలం నిరుపయోగంగా ఉంది. అయితే స్థానిక రెవెన్యూ అధికారులు ఆ భూమిని జగనన్న అంబేద్కర్ కాలనీ లేఔట్ వేసి లబ్ధిదారులకు అందజేశారు. విచారణలో విజిలెన్స్ ఎస్ఐ గవిని నాగేశ్వరరావు, విజిలెన్స్ తహశీల్దారు పాల్, స్థానిక విఆర్‌ఒలు సాల్మన్ రాజ్, ప్రశాంతి పాల్గొన్నారు.ద

దేవాదాయ భూమి స్వాధీనం

ప్రజాశక్తి - నిజాంపట్నం

మండలంలోని ముత్తుపల్లి గ్రామంలోని శ్రీ సీతారామ స్వామి దేవస్థానానికి చెందిన సర్వేనెంబర్ 156లో 2.14ఎకరాల భూమి నగరం మండలం పెద్దాపురంలో ఉండగా ఆ భూమిని ఇద్దరు వ్యక్తులు ఆక్రమించుకున్నారు. ఆ భూమిపై దేవస్థానం అధికారులు కోర్టును ఆశ్రయించారు. గత సంవత్సరం సెప్టెంబర్ 26న మొదటి వ్యక్తిపై కోర్టులో గెలవగా ఆక్రమించిన భూమిని అతని వద్ద నుండి 1.14 ఎకరాలు దేవాదాయ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఆక్రమించుకున్న రెండవ వ్యక్తి వద్ద ఉన్న ఎకరం భూమిని కోర్టు ఉత్తర్వుల మేరకు కోర్టు అమీనా వచ్చి దేవస్థానానికి స్వాధీనం పర్చి స్వాధీన పత్రాలను దేవాలయ ఇఒ ఎం నాగయ్యకు అందించారు.

సమీక్షలకే పరిమితం

ప్రజాశక్తి - పర్చూరు

మండల సర్వసభ్య సమావేశం ఎలాంటి కొత్త నిర్ణయాలు లేకుండానే ముగిసింది. ఎంపిపి మేకా ఆనంద కుమారి అధ్యక్షతన స్థానిక విద్యా వనరుల కేంద్రంలో బుధవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. అన్ని శాఖల అధికారులతో గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధిపై సమీక్ష చేశారు. అనంతరం ఎంపిపి మేకా ఆనంద కుమారి మాట్లాడుతూ అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు. ఉపాధి హామీ పథకం క్రింద జరుగుతున్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంపిడిఒ ప్రద్యుమ్న కుమార్, వైస్ ఎంపిపిలు కోటా ప్రసన్న, పాలేరు వీరయ్య పాల్గొన్నారు.

వెబ్‌సైట్‌లో వివరాలు నమోదు చేసుకోండి

ప్రజాశక్తి - నిజాంపట్నం

మత్స్య రంగంతో అనుసంధానమై ఉన్న ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా నేషనల్ ఫిషరీస్ డిజిటల్ ప్లాట్ ఫామ్ (ఎన్ఎఫ్డీపీ) సైట్‌లో ఉచితంగా తమ వివరాలు నమోదు చేసుకోవాలని మత్స్యశాఖ అభివృద్ధి అధికారి పి సాయి సందీప్ బుధవారం తెలిపారు. ఆక్వా చెరువు రైతులు, హ్యాచరీలు, ప్రాసెసింగ్ ప్లాంట్ కూలీలు, చెరువుల వద్ద వుండే కూలీలు, మత్స్య రవాణాలో ఉన్న డ్రైవర్లు, క్లీనర్లు వగైరా అందరూ ఎన్ఎఫ్డీపీ సైట్‌లో తమ ఆధార్ నంబరు, బ్యాంకు ఖాతా, ఫోన్ నంబరు వివరాలతో నమోదు చేసుకోవచ్చని తెలిపారు. సహాయం, పూర్తి వివరాలకు దగ్గరలోని మత్స్యశాఖ సిబ్బందిని లేదా మత్స్య అభివృద్ధి అధికారి కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

డ్రోన్ సమ్మిట్‌లో జేసీ గోపాలకృష్ణ

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

డ్రోన్ సమ్మిట్‌లో జేసీ

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన డ్రోన్ సమ్మిట్‌లో సంయుక్త కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ పాల్గొన్నారు. విజయవాడ సికె కన్వెన్షన్‌లో జరిగిన కార్యక్రమంలో జెసి 'గ్రామీణ భారతదేశంలో డ్రోన్ల సహకారంతో డిజిటల్ రికార్డులను సృష్టించటం' అనే అంశంపై ప్రజంటేషన్ ఇచ్చారు. గ్రామీణ ప్రాంతాలలో జరిపిన రీ-సర్వే కార్యక్రమం లో, స్వమిత్వ కార్యక్రమంలో డ్రోన్లు వినియోగించి భూమిని కొలిచిన విధానం వంటి అంశాలను ఆహూతులకు వివరించారు.

'దివీస్ ఫార్మా'లో 32 మందికి ఉద్యోగాలు

ప్రజాశక్తి-మార్కాపురం

దిగ్గజ ఫార్మసూటికల్ సంస్థ 'దివీస్ ఫార్మా' కంపెనీ మార్కాపురం పట్టణంలోని శ్రీసాధన డిగ్రీ కళాశాలలో ఉద్యోగ మేళా బుధవారం నిర్వహించింది. ఈ మేళాలో పాల్గొన్న విద్యార్థుల్లో 32 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఎంపికైన వారికి నియామక పత్రాలు జారీ చేశారు. పశ్చిమ ప్రకాశంలో వివిధ డిగ్రీ, ఫార్మా, ఐటిఐ, పాలిటెక్నిక్ కళాశాలల నుండి విద్యార్థులు ఉద్యోగాల కోసం అధిక సంఖ్యలో రావడం జరిగింది. కంపెనీ ప్రాధాన్యతల మేరకు 32 మందిని ఎంపిక చేసినట్లు దివీస్ హెచ్ఆర్ కె.రామకృష్ణ తెలిపారు. శ్రీసాధన డిగ్రీ కళాశాల నైపుణ్యాల శిక్షణ, ఉపాధి కల్పన విభాగం ఆధ్వర్యంలో కోఆర్డినేటర్ కె.పవన్‌కుమార్ నిర్వహించిన ఉపాధి మేళాలో పశ్చిమ ప్రకాశానికి సంబంధించిన అనేకమందికి ఉద్యోగాలు లభించడం పట్ల ప్రిన్సిపల్ డాక్టర్ కప్పగంతుల మధుసూదన్‌తో పాటు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డి.రాజగోపాల్‌రెడ్డి, డైరెక్టర్లు ఎంవి.కృష్ణారెడ్డి, వికెఆర్‌కె ప్రసాద్, డాక్టర్ వెన్నా క్రిష్టారెడ్డి, జివిఎల్ రమేష్‌బాబు, క్యాంపస్ రిక్రూట్‌మెంట్ అండ్ ట్రైనింగ్ విభాగం సమన్వయకర్త కె.పవన్‌కుమార్, వైస్ ప్రిన్సిపల్ పి.శ్రీధర్‌కుమార్, కళాశాల ఇన్‌చార్జి డాక్టర్ పి.ఆర్.కె.ప్రసాద్, పరిశోధన విభాగం సమన్వయకర్త డాక్టర్ ఎం.శేషుకుమార్, బిసిడిఇ సమన్వయకర్త ఎంవి రాఘవేంద్ర, ఇతర అధ్యాపక సిబ్బంది హర్షం వెలిబుచ్చారు.

'మాగుంట' ఆధ్వర్యంలో

గృహ, పట్టణ వ్యవహారాల సమావేశం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

మాగుంటతో కార్యదర్శి శ్రీనివాస్

ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి గృహ, పట్టణ వ్యవహారాల పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ చైర్మన్ హోదాలో ఢిల్లీలో బుధవారం సమావేశం నిర్వహించారు. తొలుత కేంద్ర పట్టణ వ్యవహారాల శాఖ కార్యదర్శి శ్రీనివాస్ ఆర్. కటికితల మాగుంట శ్రీనివాసులు రెడ్డిని మర్యాదపూర్వకంగా కలసి అభినందనలు తెలియజేశారు. సమావేశంలో కేంద్ర పట్టణ వ్యవహారాల శాఖకు సంబంధించిన సంస్థలు, కార్యాలయాల పనితీరుపై, 2024-25కి గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖ నుండి 2024-25 సంవత్సరానికి కావలసిన నిధులు మంజూరు అంశంపై కమిటీ సభ్యులతో చైర్మన్ మాగుంట శ్రీనివాసులురెడ్డి చర్చలు జరిపారు.

ప్రభుత్వ పథకాల ద్వారా

పేదలకు లబ్ధి చేకూర్చడమే లక్ష్యం

- సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్ - 26 వరకు జిల్లాలో కేంద్ర బృందం పర్యటన

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

మాట్లాడుతున్న సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్

కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా పేద ప్రజలకు లబ్ధి చేకూర్చడమే లక్ష్యంగా అధికారులు పనిచేయాలని జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్‌జైన్ కోరారు. కేంద్ర బందం సభ్యులు ఎస్ శ్రీరామ్, పి.లోహిత్‌రెడ్డి బుధవారం కలెక్టరేట్‌కు చేరుకుని జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్‌జైన్‌ను మర్యాదపూర్వకంగా కలిసి.. కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి చర్చించారు. తాము రేపల్లె, వేమూరు, సంతమాగులూరు, చుండూరు మండలాలలో ఈ నెల 26వ తేదీ వరకు పర్యటిస్తామని తెలిపారు. క్షేత్రస్థాయిలో పర్యటన ద్వారా లబ్ధిదారులతో మాట్లాడి వివరాలు తెలుసుకుంటామన్నారు. అధికారులు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ పథకాల పని తీరుపై అనుబంధ శాఖల అధికారులతో స్థానిక జిల్లా సంయుక్త కలెక్టర్ ఛాంబర్లో ఆయన సమావేశం నిర్వహించారు. నిరుపేదలకు లబ్ధి చేకూర్చడానికే కేంద్ర ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని జిల్లా సంయుక్త కలెక్టర్ అన్నారు. జాతీయ గ్రామీణ జీవనోపాధుల కోసం కేంద్ర ప్రభుత్వం 12 పథకాలను అమలు చేస్తుందన్నారు. నిరుపేదలకు జీవన ఉపాధి కల్పించి, వారి స్థితిగతులను మారుస్తాయన్నారు. కేంద్రం వెచ్చిస్తున్న నిధులు అర్హులైన ప్రతి పేదవానికి చేరాలని ఆయన సూచించారు. ఈ పథకాలను క్షేత్రస్థాయిలో పరిశీలించడానికి కేంద్ర బందం బాపట్ల జిల్లాలో ఈ నెల 26వ తేదీ వరకు పర్యటించనుందని తెలిపారు. 13 గ్రామాలను బందం ఎంపిక చేసినట్లు వివరించారు. ఆ గ్రామాలలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను పరిశీలిస్తారన్నారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన, జాతీయ సామాజిక భద్రతా కార్యక్రమం, దీనదయాళ్ అంత్యోదయ యోజన, ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన, సన్సద్ ఆదర్శ గ్రామ యోజన, ప్రధానమంత్రి కషి యోజన, డిజిటల్ ఇండియా ల్యాండ్ రికార్డ్స్ మోడరేషన్ ప్రోగ్రాం, దీనదయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్య యోజన, గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థల పనితీరు, స్వామిత్వ, పంచాయితీలను పరిశీలిస్తారన్నారు. కేంద్రబందం క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్న నేపథ్యంలో అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని పలు సూచనలు చేశారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, డిఆర్‌డిఎ పీడీ పి.పద్మ, డ్వామా పీడీ విజయలక్ష్మి, డిపిఒ ప్రభాకర్, అనుబంధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

రికార్డులు పరిశీలిస్తున్న సబ్‌కలెక్టర్

విధి నిర్వహణలో అలసత్వం వద్దు

సబ్‌కలెక్టర్ సహదీత్

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

విధి నిర్వహణలో అలసత్వం ప్రదర్శిస్తే చర్యలు తప్పవని మార్కాపురం సబ్ కలెక్టర్ సహదీత్ వెంకట త్రివినాగ్ బుధవారం పెద్దదోర్నాలలోని తహశీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. రికార్డులు పరిశీలించారు. రైతు భరోసా కేంద్రాన్ని పరిశీలించారు. సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ధర్నా వాయిదా: యుటిఎఫ్

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

టీచర్ల ప్రమోషన్స్, ఇతర డిమాండ్లకు పాఠశాల విద్యా కమిషనర్ సానుకూలంగా స్పందించటంతో గురువారం విద్యాశాఖ డైరెక్టరేట్ వద్ద చేపట్టే ధర్నాను వాయిదా వేస్తున్నట్లు యుటిఎఫ్ ఒంగోలు నగర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డి.జ్యోత్స్న దేవి, చింతలపాటి లక్ష్మీ నారాయణ, జిల్లా కార్యదర్శి ఎం .బాలరాజు, గౌరవాధ్యక్షులు చావలి వెంకట రమణ ఓ ప్రకటన లో తెలిపారు. ఉన్న ఖాళీలలో వెంటనే ప్రమోషన్స్ ఇచ్చేందుకు అంగీకరించటం, జీవో నెంబర్ 117 రద్దు చేయాలని నిర్ణయించటంతో కొత్త నిబంధనలు వెంటనే రూపొందించి అప్‌గ్రేడ్ చేయవలసిన పోస్టులు గుర్తించి ఆర్థిక శాఖ అనుమతి వచ్చిన వెంటనే ప్రమోషన్స్ ఇస్తారన్నారు. మున్సిపల్ టీచర్ల పిఎఫ్, నాన్ టీచింగ్ సిబ్బంది ఏర్పాటు సమస్యలపై మున్సిపల్ డైరెక్టర్ తో చర్చించారని, త్వరలోనే పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారన్నారు. అర్బన్ ఎంఇఒ, డివైఇఓ పోస్టులు మున్సిపల్ టీచర్లకు కేటాయించేందుకు అనుమతికై ప్రభుత్వానికి లేఖ రాస్తామని హామీ వచ్చిందన్నారు. ప్రభుత్వ, పంచాయతీ రాజ్ టీచర్ల తోబాటు మున్సిపల్ టీచర్లకు కూడా బదిలీల చట్టం రూపొందించి ఏప్రిల్ తర్వాత బదిలీలు తప్పనిసరిగా నిర్వహిస్తామని తెలిపారన్నారు. పాఠశాల విద్య కమిషనర్ సానుకూలం గా స్పందించటంతో గురువారం విద్యాశాఖ డైరెక్టరేట్ వద్ద జరగవలసిన ధర్నా వాయిదా వేస్తున్నట్లు వారు తెలిపారు.

పంటలు దక్కాలంటే...

సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

ఏడిఏ బాలాజీనాయక్

ప్రజాశక్తి-మార్కాపురం

పంటల పరిశీలనలో ఏడిఏ బాలాజీనాయక్

ప్రస్తుతం కురిసిన వర్షాలకు కొంతలో కొంతైనా పంటలను దక్కించుకోవాలంటే సస్యరక్షణ చర్యలు చేపట్టాలని రైతులకు మార్కాపురం వ్యవసాయ సంచాలకులు బాలాజీనాయక్ సూచించారు. పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా మార్కాపురం మండలంలోని ఇడుపూరు, బోడపాడు గ్రామాల్లో వ్యవసాయ అనుబంధ శాఖల బృందం బుధవారం పర్యటించింది. పత్తి, కంది, పొగాకు పంటలను ఏడిఏ బాలాజీ నాయక్‌తో పాటు ఇతర సిబ్బంది పరిశీలించారు. ప్రస్తుత తేమ పరిస్థితుల దృష్ట్యా ప్రత్తిలో వేరు తెగులు, ఎండు తెగులు వచ్చే అవకాశం ఉందన్నారు. దాన్ని నివారించేందుకు ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. లీటరు నీటికి 3 గ్రాముల కాపర్ ఆక్సీ క్లోరైడ్‌తో పిచికారీ చేయాలని కోరారు. మొక్కలు త్వరగా కోలుకోవడానికి 19.19.19 రకం బలం మందును కలుపుకుని పిచికారీ చేయాలని రైతులకు వివరించారు. అనంతరం ఆయా గ్రామాల్లో అవగాహన సదస్సులు నిర్వహించారు. రైతులతో మాట్లాడారు. ప్రస్తుతం రబీ సీజన్‌కు సంబంధించి రైతులకు శనగ విత్తనాలను రాయితీపై అందజేయడం జరుగుతుందని, శనగ పైరు వేసే రైతులు రైతుసేవా కేంద్రాల్లో పంట సాగు చేయాలనుకున్న రైతులు పేర్లు నమోదు చేసుకోవాలని బాలాజీ నాయక్ కోరారు. ఈ కార్యక్రమంలో ఇడుపూరు సర్పంచ్ వెన్నా మల్లేశ్వరి సుబ్బారెడ్డి, టిడిపి మండల అధ్యక్షుడు జవ్వాజి రామాంజులరెడ్డి, బోడపాడు గ్రామంలో ఆ గ్రామ సర్పంచి ఎం.వి.రమణారెడ్డి, విహెచ్‌ఎ సాయిరాం, విఎఎ పావనేశ్వరి, బోడపాడు టిడిపి నాయకుడు బొగ్గ శేఖరరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులను విధుల్లోకి తీసుకోవాలి

కొనసాగుతున్న కార్మికుల రిలే దీక్షలు

3ప్రజాశక్తి-మార్కాపురం

రిలే దీక్షలు ప్రారంభిస్తున్న సుబ్బరాయుడు

మార్కాపురం మున్సిపాలిటీలో అధికార పార్టీ నేతల ధన దాహానికి చిరుద్యోగులు బలి పశువులుగా మారుతున్నారు. సుదీర్ఘ అనుభవం కలిగిన కార్మికులను సైతం కుంటి సాకులతో అన్యాయంగా విధుల నుండి తొలగించారు. అధికార పార్టీ నేతల ఒత్తిడికి మున్సిపల్ అధికారులు తలొగ్గారు. అక్రమంగా మున్సిపాలిటీలో 21 మంది ఇంజనీరింగ్ కార్మికులను తొలగించారు. విధుల నుండి తొలగించిన కార్మిక కుటుంబాలన్నీ వీధినపడ్డాయి. బాధిత కార్మికులకు అండగా సిఐటియు పోరాటం సాగిస్తోంది. అక్రమంగా తొలగించిన కార్మికులందరినీ విధుల్లో తీసుకోవాలని డిమాండ్ చేస్తూ స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్షలు చేపట్టింది. ఈ దీక్షలు బుధవారం నాటికి తొమ్మిదో రోజుకు చేరాయి. ఈ దీక్షా శిబిరాన్ని సిఐటియు పట్టణ అధ్యక్షుడు కె.సుబ్బరాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పాతికేళ్లుగా మున్సిపాలిటీలో తక్కువ వేతనంతో కాంట్రాక్ట్ పద్ధతిపై పనిచేస్తున్న కార్మికులను తొలగించడం అన్యాయమన్నారు. ఇంతటి దారుణానికి గతంలో ఏ ప్రభుత్వమూ పాల్పడలేదన్నారు. ఇక్కడ పనిచేస్తున్న కార్మికులకు ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. పనివిధానంలో ప్రశంసలు పొందిన విషయాన్ని గుర్తు చేశారు. అధికార పార్టీ నేతలు చిరుద్యోగుల పొట్ట కొట్టడం ఏమాత్రం సబబు కాదన్నారు. ఇప్పటికైనా అధికారులు ఆలోచించాలన్నారు. ఉపాధి కల్పించాలే గానీ... ఉపాధి పొగొట్టే పని మంచిది కాదని హితవు పలికారు. కార్యక్రమంలో జి హరి, పి శ్రీను, కనకయ్య, షబ్బీర్, శేషిరెడ్డి, నాగయ్య, నాసరయ్య, బత్తుల సుబ్బారెడ్డి, షేక్ ఇమాంషా, చెన్నకేశవులు, సుబ్బయ్య పాల్గొన్నారు.